
ఆంధ్రజ్యోతి
**** ఇఫ్తార్ : 6.29 | సహర్ : 5.08 (శుక్రవారం)



ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 6 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.5 । కనిష్ఠం 21.4



అదే దందా పంథా

- అధికారులు, పొలిటీషియన్ల అండతో రెచ్చిపోతున్న మాఫియా
- డీలర్ల నుంచే మొదలవుతున్న బియ్యం సేకరణ
- ఏపీకీ తరలుతున్న వైనం

జిల్లాలో రేషన్ బియ్యం మాఫియా దందా కొనసాగుతూనే ఉంది. అధికారుల సహకారం, రాజకీయనేతల అండదండలతో దందా సాగిస్తోన్న వ్యాపారులు పేదలకందాల్సిన రేషన్‌బియ్యాన్ని దొడ్డిదారిన కొల్లగొడుతున్నారు. రేషన్ డీలర్లు, అక్రమవ్యాపారులు, కొందరు రైస్‌మిల్లర్లు కలిసికట్టుగా చేస్తున్న ఈ దందా వర్ధిల్లుతోంది. తాజాగా మంగళవారం రాష్ట్ర విజిలెన్స్ బృందం చిట్యాల మండలంలోని రెండు రైస్‌మిల్లులలో 476 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేయడంతో ఈ దందా మరోసారి వెలుగులోకి వచ్చింది. మూలాలను పెకిలించకుండా నామమాత్రపు కేసులతో సరిపెడుతుండడంతోనే దందా యథేచ్ఛగా కొనసాగుతుందనే విమర్శలొస్తున్నాయి.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి- నల్లగొండ)

జిల్లాలో రేషన్ బియ్యాన్ని అక్రమమార్గంలో సేకరించి అవే బియ్యాన్ని లారీల్లో పొరుగురాష్ట్రాల్లోని పోర్టులకు, మద్యం కంపెనీలకు విక్రయించే మాఫియా జిల్లాలో వేళ్లూనుకుపోయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రేషన్‌డీలర్లు, అక్రమవ్యాపారులు, కొందరు రైస్‌మిల్లర్లు ఈ మాఫియాతో చేతులు కలిపి ప్రతినెలా పెద్దసంఖ్యలో రేషన్ బియ్యాన్ని దొడ్డిదారిలో విక్రయిస్తున్నారు. సివిల్‌సప్లయిశాఖ అధికారులకు ఈ దందాపై అవగాహన ఉన్నప్పటికీ నామమాత్రపు తనిఖీలు, కేసులతో సరిపుచ్చుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో నియంత్రించలేని దుస్థితి కొనసాగుతోంది. ఈ వ్యవహారంలో రేషన్ దుకాణాల డీలర్లే కీలకంగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం తీసుకోవడానికి ఇష్టపడని వారికి డబ్బులు లేదంటే ఇతర వస్తువులను ఇచ్చి ఆ బియ్యాన్ని డీలర్లే మిగిలించుకుంటున్నారు. రేషన్ కోటా వచ్చిన వెంటనే వినియోగదారులు రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి వేలిముద్రలు వేసిన అనంతరం కిలోకి రూ.8చొప్పున లబ్ధిదారులకు డీలర్లు చెల్లిస్తున్నారు. ఇలా వినియోగదారుల నుంచి మిగిలించుకున్న బియ్యాన్ని మొత్తం రూ.20 నుంచి రూ.22 వరకు డీలర్లు విక్రయించుకుంటున్నట్లు సమాచారం. రేషన్ డీలర్లు, సివిల్‌సప్లయిస్ శాఖలో ఉండే ఉద్యోగులు, అధికారులతో కలిసి భారీగా బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు.



చిట్యాల మండలం వెలిమినేడులో పట్టుబడ్డ 16 క్వింటాళ్ల బియ్యం

తమతో కుమ్మక్కయిన డీలర్లకు సంబంధించి వారి కోటాలో కనీసం 30 నుంచి 40శాతం బియ్యం రేషన్‌దుకాణాలకు వెళ్లకుండా వీరు తమ మిల్లువద్దకు తరలించి, అక్కడ బస్తాలు మార్చుకొని మళ్లీ సీఎంఆర్ కోటా కింద (అదే మిల్లుకి కేటాయించిన కోటాతో పాటు, ఇతర మిల్లుల కోటాలోనూ ఈ బియ్యాన్నే అందించడం ద్వారా) ఈ బియ్యాన్ని ప్రభుత్వానికే అంటగడుతున్నారు. ఈ తతంగంలో రేషన్‌డీలర్లకు క్వింటాకు రూ.800లేక రూ.900 చొప్పున ఉద్యోగులు, అధికారులకు వారి వాటాలు ముట్టజెప్పడంతో పాటు పోలీసులకు కూడా మామూళ్లు అందిస్తున్నారనే

మిగతా 8వ పేజీలో

అక్రమార్కుల్లో రాని మార్పు

జిల్లాలో రేషన్ బియ్యం అక్రమరవాణాని నియంత్రించాలనే ఉన్నతస్థాయి ఆదేశాలతో పోలీసులు ఫిబ్రవరిలో సీరియస్‌గా యాక్షన్‌ప్లాన్ అమలుచేశారు. అక్రమబియ్యం వ్యాపారం చేసేవారిలో అయిదుకేసులు దాటి ఉన్న దాదాపు 15 మందిని ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్వోటీ పోలీసులు స్పెషల్ కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిసింది. అయినప్పటికీ సదరు వ్యాపారులు మాత్రం తమ దందా మార్చుకోకుండా ఎప్పట్లానే నెలలో డీలర్లకు రేషన్‌బియ్యం వచ్చిన వెంటనే గ్రామాల మీదబడి రేషన్‌బియ్యం సేకరించే కార్యక్రమం మొదలుపెట్టారు. రాష్ట్ర విజిలెన్స్ బృందమే నేరుగా అక్రమనిల్వలున్న మిల్లుల వద్దకు చేరుకొని సీజ్ చేయడం జిల్లాలో కొనసాగుతున్న రేషన్ అక్రమదందా వైఖరిని తెలియజేస్తోంది.

రైతులకు పరిచయం కానున్న ఫూల్ మఖానా



- బీహార్ రాష్ట్రంలో విస్తృతంగా సాగవుతున్న పంట
- కలెక్టర్ ఇలాత్రిపాఠి మదిలో మెదిలిన ఆలోచన
- ఉమ్మడి జిల్లాకు, ఆపై రాష్ట్రంలో విస్తరించేలా ప్రణాళిక
- అధ్యయనం కోసం దర్బాంగకు వెళ్లిన అధికారులు, శాస్త్రవేత్తలు
- మఖానా సాగుతో రైతులకు ఆర్థిక ప్రయోజనం
- చెరువులు, కుంటలు, నీటి నిల్వల ప్రాంతాల్లో సాగుకు అనుకూలం

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా, ఆపై రాష్ట్రంలోని రైతులకు ఫూల్ మఖానా (తామర గింజలు) అనే నూతన పంటను పరిచయం చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. బీహార్ రాష్ట్రంలోని మిథిలాంచల్‌తో పాటు పలు జిల్లాల్లో మఖానా పంట సాగుతో హబ్‌గా అభివృద్ధి చెందింది. మఖానా సాగుతో ఆ రాష్ట్రంలో రైతులు మంచి ఆదాయాన్ని గడిస్తున్నారు. దీంతో ఆ ప్రాంత రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయి. మఖానా ఉత్పత్తిలో బీహార్ రాష్ట్రంలోని మిథిలాంచల్ ప్రసిద్ధి చెందింది. ఇక్కడి మఖానాకు జీఐ ట్యాగ్ కూడా లభించింది. అదేవిధంగా రాష్ట్రంలోని దర్భాంగ, మదుబని, బెట్టియా, లవుర్యా జిల్లాల్లో కూడా ఈ పంట అధికంగా సాగవుతోంది. ప్రధానంగా చెరువులు, కుంటల్లో, నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఇది సాగవుతుంది. అయితే నల్లగొండ జిల్లాలోని శాస్త్రవేత్తలు వ్యవసాయాధికారులు కొద్దిపాటి నీటి వనరులతో ఈ పంటను సాగు చేసే యోచనలో ఉన్నారు. ఈ పంట చేతికి వచ్చేందుకు సుమారు 8 నెలల సమయం పడుతుంది. ఐదు కిలోల విత్తనాలతో సాగు చేస్తే 600 కిలోల వరకు మఖానా ఉత్పత్తి వస్తుంది.

100 గ్రాముల మఖానాకు రూ.300లు

మఖానా ఉత్పత్తులు ప్రస్తుతం మాల్స్‌లో పెద్ద దుకాణాల్లో విక్రయిస్తున్నారు. 100 గ్రాముల మఖానా ధర రూ.300 వరకు ఉంది. ఇవి పాప్‌కార్న్ లాగా ఉంటాయి. మఖానాతో పలు వంటకాలు కూడా చేయవచ్చు. మఖానా

మిగతా 7వ పేజీలో...



బీహార్ రాష్ట్రంలో ఫూల్ మఖానా సాగును పరిశీలిస్తున్న నల్లగొండ జిల్లా అధికారులు, శాస్త్రవేత్తలు, పంటను చూపుతున్న బీహార్ రైతు

కలెక్టర్ ఆలోచనతో..



బీహార్ రాష్ట్రంలో మఖానా సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించడం కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఎంతగానో ఆకర్షించింది. గత నెలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు పసుపుబోర్డు ఇచ్చిన మాదిరిగానే బీహార్ రాష్ట్రానికి మఖానా పంటల బోర్డు ఇవ్వడంతో ఆ పంట సాగు విధివిధానాలపై అధ్యయనం చేయాలని ఆమె తలపెట్టారు. ఈ ఆలోచన వచ్చిన వెంటనే నల్లగొండ జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్‌తో పాటు శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మఖానా పంటపై సమీక్ష నిర్వహించారు. తాను గమనించిన విషయాలను అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పడంతో పాటు మఖానా సాగును నల్లగొండ జిల్లా రైతులకు పరిచయం చేయాలని, ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేలా ప్రణాళికలు రూపొందించాలని, ఆ ప్రణాళికను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రంలోని దర్భాంగకు నల్లగొండ జిల్లా నుంచి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు గత రెండు రోజులుగా దర్భాంగలోని జాతీయ మఖానా పరిశోధన కేంద్రంలో అధ్యయనం కోసం పర్యటిస్తున్నారు. అదేవిధంగా మిథిలాంచల్‌తో పాటు దర్భాంగలోని పలు గ్రామాలల్లో మఖానా పంట సాగు తీరు తెన్నులను రైతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఈనెల 6వ తేదీ వరకు ఈ బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి తిరిగి వచ్చిన తరువాత వారు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి నివేదికను అందజేస్తారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 619మంది విద్యార్థులు గైర్హాజరు



నల్లగొండలోని ఓ కేంద్రంలో విద్యార్థులను తనిఖీచేస్తున్న సిబ్బంది

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు జిల్లాలోని 52 పరీక్ష కేంద్రాల్లో 14,685మంది విద్యార్థులకు 14,066మంది హాజరు కాగా, 619మంది గైర్హాజరయ్యారు. ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 12,675మంది విద్యార్థులకు 12,272మంది పరీక్ష రాయగా, 403మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2,010 మంది విద్యార్థులకు 1,794మంది పరీక్ష రాయగా, 216మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. ఉదయం 9 మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. నిమిషం నిబంధన తొలగించడంతో ఆలస్యంగా వచ్చినా అనుమతి ఇచ్చారు. వేసవి కావడంతో కొన్ని పరీక్షా కేంద్రాల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు సమాచారం.

విద్యార్థుల నమోదు పెంచాలి : డీఈవో

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో డీఎస్సీ-2024 ద్వారా నియామకమైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలల్లోని విద్యార్థులందరూ సబ్జెక్టుల వారీగా ఆశించిన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొనాలని, విద్యాబోధన ఆంగ్లమాధ్యమంలో సమర్థంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆర్.రామచంద్రయ్య, శిక్షణ కేంద్ర ఇన్‌చార్జీలు చందునాయక్, యూసుఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పొన్నవాహనంపై లక్ష్మీనృసింహుడు



7

- బ్రహ్మోత్సవాల్లో చిన్నికృష్ణుడి అలంకార సేవలో స్వామివారు
- అలరించిన తేలు విజయ గానలహరి

విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- కనగల్ పీహెచ్‌సీలో గ్లకోమా సెంటర్ ప్రారంభం

కనగల్, మార్చి 5:(ఆంధ్రజ్యోతి) విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కనగల్ పీహెచ్‌సీ నూతన భవనంతో పాటు గ్లకోమా సెంటర్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోనే ప్రపథమంగా గ్లకోమా సెంటర్‌ను కనగల్ పీహెచ్‌సీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించామన్నారు. అతిత్వరలోనే దేవరకొండ నియోజకవర్గంలో మరో గ్లకోమా కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. గడిచిన 15 నెలల్లో పేదల వైద్యానికి ఎల్‌వోసీల కింద రూ.16వందల కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇక నుంచి పేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీలను 24 గంటల్లోగా అందజేస్తామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు బదులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎల్‌వోసీ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కొత్త బిల్డింగ్ సముదాయాన్ని గోషామహల్ స్టేడియంలో రూ.26వందల కోట్లతో నిర్మిస్తున్నట్టు వివరించారు. పాత ఉస్మానియా ఆసుపత్రిని అక్కడే కొనసాగిస్తామన్నారు. అన్నిరకాల వైద్య సౌకర్యాలను ఒకే చోట లభించేలా హైదరాబాద్‌లో నాలుగు టిమ్స్ ఆసుపత్రులను ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో నిర్మిస్తామన్నారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని సూపర్‌స్పెషాలిటీగా మారుస్తామన్నారు. అనంతరం కనగల్ హైస్కూల్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. కనగల్ కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు గ్లకోమా కేంద్రంలో కంటి పరీక్షలు చేయించుకుని, కంటి చూపును కాపాడుకోవాలన్నారు. ఇదిలావుంటే సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఆశావర్కర్లు మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రాలు అందజేసారు. కనగల్‌లో కమ్యూనిటీహాల్‌ను నిర్మించాలని గ్రామ అంబేద్కర్ యువజన సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఎంహెచ్‌వో శ్రీనివాస్, డీఈవో భిక్షపతి, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో జయరాం, ఎంఈవో పద్మ, ఎంపీవో సుమలత, పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ, నల్లగొండ ఏఎంసీ చైర్మన్ రమేష్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మందడి రాంచంద్రారెడ్డి, గడ్డం అనూప్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య, మురళిగౌడ్, భారతి వెంకన్న, భిక్షం యాదవ్, రాజారెడ్డి, హఫీజుద్దీన్ కరీముల్లా, జియావుద్దీన్, గోలి జగాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గ్లకోమా కేంద్రంలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

'నీట్'కు కేంద్రాలను గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, పాల్గొన్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మే 4న నిర్వహించనున్న నీట్‌కు ప్రభుత్వ సంస్థలోనే పరీక్షా కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి ఆమె తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది ప్రభుత్వ సంస్థల్లోనే నీట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నుంచి సుమారు 2,800 నీట్ రాసే అవకాశం ఉందన్నారు. అందుకు అవసరమయ్యే పరీక్షా కేంద్రాలను గుర్తించి, అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, నీట్ ప్రవేశ పరీక్ష నోడల్ అధికారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్, డీఈవో భిక్షపతి, డీఎస్పీ రమేష్, పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

కొండమల్లేపల్లి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికా ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నీటి సరఫరా అంశంపై మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలన్నారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో బాలరాజురెడ్డి, ఏపీవో రామచంద్రునాయక్, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి

గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్

దేవరకొండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్ అన్నారు. బుధవారం దేవరకొండలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను నల్లగొండ రిజినల్ కోఆర్డినేటర్ బలరాంతో కలిసి ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థినుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో ముఖాముఖీ మాట్లాడారు. ప్రభుత్వం గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం సౌకర్యం కల్పిస్తోందన్నారు. కళాశాలలోని గ్రంథాలయం, ల్యాబ్, స్టోర్‌రూంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ ఆయన్ను కలిసి దేవరకొండ నియోజకవర్గానికి ఏకలవ్య మోడల్‌స్కూల్‌ను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట దేవరకొండ ఏఎస్పీ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, తదితరులు ఉన్నారు.



కళాశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న డాక్టర్ శరత్, ఏఎస్పీ మౌనిక

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

డీపీవో కొండా వెంకయ్య

నిడమనూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) కొండా వెంకయ్య హెచ్చరించారు. బుధవారం నిడమనూరు మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యదర్శి, సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పలువురు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మైసయ్య, ఉదయ్ అనే ఇద్దరు సిబ్బందిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అంతకుముందు ఇంటి పన్నుల వసూళ్లపై ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెలాఖరు వరకు నూరు శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీవో కేథార్‌నాథ్, కార్యదర్శులు మధుసూదన్, నర్సింహాచారి, సత్యనారాయణ, అశోక్, రామలింగయ్య, పావని, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.




నిడమనూరులో పంచాయతీ సిబ్బందితో మాట్లాడుతున్న డీపీవో వెంకయ్య

ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని కట్టడి చేయాల్సిందే

ప్రభుత్వ వైఫల్యంతోనే ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రోగుల నుంచి చికిత్స, మందుల పేరుతో ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు సరైన సౌకర్యాలు ఉండడం లేదని, రోగులు బయటి నుంచే మందులు కొనుగోలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహకులు కూడా ఇదే అదనుగా దోచుకుంటున్నారని పేర్కొంటున్నారు. ప్రభుత్వం దృష్టి సారించి ఈ పరిస్థితిని కట్టడి చేయాలని కోరుతున్నారు.

● ఆంధ్రజ్యోతి-సూర్యాపేటటౌన్.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు కల్పించాలి



ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు సరైన సౌకర్యాలు లేవు. ప్రభుత్వాలు మారుతున్నా సరైన వసతులు ఉండడం లేదు. సరైన మందులు లేదు. చాలామంది రోగులు బయటి నుంచే మందులు కొనుగోలు చేస్తున్నారు. సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని ధర్నాలు చేశాం. ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించే రోగులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం ఆస్పత్రులను బాగుచేసి రోగులకు సరైన వైద్యం అందించాలి. .

● కొత్తపల్లి శివకుమార్...మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి

ఓపీ ఫీజు నుంచి దోపిడీ మొదలు



ప్రైవేట్ ఆస్పత్రి నిర్వహకులు ఓపీ ఫీజు మొదలు మెడిసిన్, చికిత్సపై రోగుల నుంచి డబ్బులు దోచుకుంటున్నారు. ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించగా గతంలో ఓపీ ఫీజు రూ.250 నుంచి రూ.300 ఉంటే, ప్రస్తుతం రూ.500 ఉంది. మందులకు కూడా ఎక్కువ తీసుకుంటున్నారు. బయట కొనడానికి వీలు లేకుండా మందులు రాస్తున్నారు. అదే ఆస్పత్రిలోని మెడికల్ దుకాణంలో లభిస్తున్నాయి. వారికి మేలు చేసేలా చేయిస్తున్నారు.

● చిత్రం భద్రమ్మ, సూర్యాపేట పట్టణవాసి

చిన్న అనారోగ్యానికే జేబులు ఖాళీ



చిన్న ఆరోగ్య సమస్య వస్తే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లా. ఇటీవల టైఫాయిడ్ జ్వరంతో ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే రూ.10 వేల బిల్లు అయింది. రోజువారీ పనిచేసుకునే మేము ఆర్థికంగా ఇబ్బంది పడ్డాం. ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్నారు. పర్యవేక్షణలేకపోవడంతో వేలల్లో డబ్బులు అయ్యాయి. అవసరం లేకున్న మందులు రాసి అదే ఆసుపత్రిలో కొనుగోలు చేసేలా చేస్తున్నారు.

అనూష, సూర్యాపేట జిల్లాకేంద్రం

దుకాణాదారుడే నిర్వాహకుడిగా మారుతున్నాడు



మెడికల్ దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి ప్రైవేట్ ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నారు. మెడిసిన్ దుకాణం లాభాల కోసం అవసరం లేకున్నా ఎక్కువ మందులు రాస్తున్నారు. ప్రభుత్వ అధికారులు నిత్యం ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయాలి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స, ఔషధాల ధరల పట్టిక ఏర్పాటు చేయాలి. దీర్ఘకాలిక రోగాలతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తే టెస్టుల పేరుతో దోచుకుంటున్నారు.

● సరోజన, గృహిణి సూర్యాపేట.

తెగుళ్ల బెడద.. తరుముదామిలా

● వాతావరణ మార్పులతో వరిలో తెగుళ్లు ● సమగ్ర యాజమాన్యం సమస్యకు పరిష్కారం ● రైతులకు కేవీకే శాస్త్రవేత్త ఆదర్ష్ సూచనలు

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో యాసంగిలో సాగు చేసిన వరిని తెగుళ్లు వెంటాడుతున్నాయి. పంట ప్రస్తుతం అంకురం నుంచి చిరు పొట్ట దశలో ఉంది. ఈ సమయంలో కాండం తొలుచు పురుగు (మొగిపురుగు, తెల్లకంకి) అగ్గితెగులు, సుడి దోమ, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, కాండకుళ్లు వ్యాప్తితో పంటకు నష్టం వాటిల్లుతుంది. రైతులు సకాలంలో సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలని సూర్యాపేట జిల్లా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త దండు ఆదర్ష్ తెలిపారు. తెగళ్ల లక్షణాలు, నివారణ చర్యలను ఆయన వివరించారు.



● మిర్యాలగూడ(వ్యవసాయం):

కాండం తొలుచు పురుగు(మొగిపురుగు, తెల్లకంకి)



కాండం తొలుచు పురుగు వ్యాపించిన వరి పొలం

కారణాలు: వరి పొలంలో అంకురం నుంచి చిరుపొట్ట దిశలో ఈ మొగి పురుగు ఆశిస్తే ఈనిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయి.

● ఆలస్యంగా లేదా ముదురు నారు నాటడం, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడం, నత్రజని తక్కువగా వాడటం వల్ల కాండం బలహీనం కావడం వలన ఈ పురుగు ఆశిస్తుంది..

లక్షణాలు: ఈ పురుగు లక్షణాలు ముదురు గోధుమ రంగు, ఎండు గడ్డి, పసుపు రంగులో ఉన్న ఆడ పురుగుల ముందు జత రెక్కలపై నల్లటి మచ్చ కలిగి ఉంటాయి, గోధుమ రంగు వెంట్రుకలతో కప్ప బడిన గుడ్ల సముదాయం చిన్న గోధుమ రంగు ముద్దలా ఆకుల కొనలపై లేదా కాండం మీద కనబడుతుంది. తెలుపు - గోధుమ రంగులో ఉండే పిల్ల పురుగులు (లార్వా)తల ఎదిగిన తర్వాత నారింజ-పసుపు రంగు కలిగి ఉంటుంది. చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గుడ్ల సముదాయం లేదా 10 శాతం చనిపోయిన మొవ్వలు లేదా లింగాకర్షక బుట్టల్లో వారానికి బుట్టకు 25-30 మగ రెక్కల పురుగులు గమనించినపుడు సస్య రక్షణ చేపట్టాలి.

నివారణ: పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్3జి గుళికలను ఎకరానికి 10 కిలోల చొప్పున లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎనిమిది కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు నాలుగు కిలోలు వేసుకోవాలి. లేదా ఎసిఫేట్ 75 ఎస్.పి 1.5గ్రా. లేదా కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్.పి 2గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.పీ 0.3 మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

సుడి దోమ

వరిని రెండు రెండు రకాల దోమలు (గోధుమరంగు, తెల్ల వీపు దోమ) ఆశిస్తాయి. వానాకాలంలో సెప్టెంబరు నుంచి నవంబరు వరకు యాసంగిలో మార్చి నుంచి ఏప్రిల్ వరకు ఎక్కువగా ఆశిస్తుంది. లిల్ల, పెద్ద దోమలు నీటిపై భాగంలో దుబ్బుల మొదళ్ల దగ్గర ఉండి రసం పీల్చడం వల్ల పైరు లేత పసుపు వర్ణానికి మారుతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టు లాగా తేలియాడుతు కనబడుతుంది. పైరు సుడులుగా వలయా కారంలో ఎండుతుంది. దీనినే హపర్బర్న్ అంటారు. ఉధృతి ఎక్కువైతే పొలం ఎండిపోయి పడిపోవడం, తాలు గింజలు ఏర్పడటం, లేదా నూర్పినపుడు నూక ఇవుతుంది. నత్రజనిని అధిక మోతాదులో వాడినపుడు, కాలి బాటలు తీయని పొలాల్లో ఎక్కువగా ఆశిస్తుంది.

తొలి దశలో ఆకులను ఆశించే పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్, ప్రొఫెనోఫాస్ లేదా లామ్డాసైహలోత్రిన్, బీటాసైప్లుత్రిన్ వంటి సింథటిక్ పైరత్రాయిడ్ మందులు వాడినపుడు ఈ పురుగు ఉధృతి అధికమవుతుంది.

నివారణ : తొలి దశలో ఎసిఫేట్ 75 ఎస్‌పి 1.5గ్రా. లేదా ఇథోపెన్పాక్స్ 2.0మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

● ఉధృతి అధికంగా ఉంటే డైనోటెప్యూరాన్ 0.4గ్రా. లేదా బ్యూప్రొఫెజిన్1.6 లేదా పైమెట్రోజైన్0.60 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ + ఎథిప్రోల్ 0.25 గ్రా. లేదా పైమెట్రోజైమ్ 0.6గ్రా లీటర్ నీటికి కలుపుకోవాలి. మందు పిచికారీ చేసేటపుడు పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్లపై పడేట్లు పిచికారీ చేసుకోవాలి.

అగ్గి తెగులు



లక్షణాలు: వరి పైరు తొలిదశలో ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడి క్రమేణా అనుకూల వాతావరణ పరిస్థితుల్లో ఇవి పెద్దవై కనిపిస్తాయి. మచ్చల అంచులు ముదురు గోధుమ రంగు లేదా నలుపు రంగులో ఉండి మచ్చల మధ్య భాగం బూడిద లేదా తెలుపు రంగులో ఉండి మచ్చలు ఒక దానితో ఒకటి కలిసి పోయి ఆకులు పాక్షికంగా లేదా మొత్తం ఎండిపోతాయి. క్రమేణ తెగులు సోకిన మొక్కల ఆకులు ఎండి దూరం నుంచి చూస్తే తగులబడినట్లు కనిపిస్తుంది. అందుకే ఈ తెగులు అగ్గితెగులు అని పిలుస్తారు. పిలక దశలో ఆకులపైన ఉన్న మచ్చలు క్రమేపి మొక్కల కణుపులకు సోకడం వల్ల ఆ భాగం ముదురు రంగు లేదా నల్లగా మారి చివరరకు కణుపులు కుళ్లిపోతాయి. ఈనిక దశలో మెడపైన నల్లని మచ్చలు ఏర్పడి కంకులోని పోషకాలు అందకపోతే మెడలు విరిగి వేలాడుతుంటాయి. గింజలు తాలు పోతాయి. ఒక వేళ గింజలు ఏర్పడినా వాటిని మర ఆడించినపుడు నూక శాతం పెరుగుతుంది.

నివారణ

● పైరు తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాము. లేదా ఐసోప్రోథయోలేన్ 1.5 మిల్లీ లీటర్ లేదా కాసుగా మైసిన్ 2.5 మిల్లీ లీటర్ నీటికి కలిపి తెగులు ఉధృతిని నెలకొన్న వాతావరణ పరిస్థితులను అనుసరించి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి.

● ఉధృతి అధికమైతే ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ +టేబుకొనజోల్ 1గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.



కాండం కుళ్లు తెగులు

నీటి మట్టానికి అనుకున్న పోటాకుపైన నల్లని చారలతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. దుబ్బులోని పిలకలు వాడి పోవడం లేదా క్రింది వరుస ఆకులు పసుపు రంగుకు మారి కుళ్లి పిలకలు చని పోతాయి. ఎండిన పిలకలను చీల్చి చూసినపుడు లోపలి భాగంలో సన్నని ఆవాల గింజల రూపంలో సిద్ధ బీజాలు(స్లీరోషియాలు) కనిపిస్తాయి.

నివారణ: లక్షణాలు గమనించినపుడు హెక్సాకొన జోల్ 5ఈసి. 2 మిల్లీ లీటర్లు లేదా వాలిడామైసిన్ 2మిల్లీ లీటర్ల లేదా ప్రొపికొనజోల్ 1 మిల్లీ లీటర్ లేదా టెబుకొనజోల్ 1.0 మిల్లీ లీటర్ లేదా కార్బండిజమ్ ఒక గ్రాము 15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిలకలు కింది వరకు తడిచేలా పిచికారీ చేయాలి.

బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు

పిలకలు తొడిగే దశలో ఆకులపై పసుపు రంగు మచ్చలేర్పడి వీటి చుట్టు డాగు మచ్చలుగా మొదలై అంచుల వెంట అలల మాదిరిగా పై నుంచి క్రమేపి మట్టల వరకు వ్యాపిస్తాయి. పసుపు పచ్చని జిగురు వంటి బాక్టీరియా ఎండ వేడికి గట్టి పడి చిన్న ఉండలుగా ఏర్పడతాయి.

నివారణ: ఈ లక్షణాలు గమనిస్తే ప్లాంటమైసిన్ 0.5 గ్రా.లేదా బ్యాక్టీరియామైసిన్ 0.5గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

తొండ గ్రామంలో మైనింగ్ పనులు ఆపాలి

● పనులు అడ్డుకున్న గ్రామ అఖిలపక్ష నాయకులు

తిరుమలగిరి రూరల్, మార్చి5 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలోని సర్వే నంబర్ 98లో గల పూరెల్లగుట్టపై పటేల్ కంపెనీ చేపడుతున్న మైనింగ్ పనులు వెంటనే ఆపాలని గ్రామ అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. గ్రామంలో చేపట్టిన మైనింగ్ పనులను బుధవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే నెంబరులో రైతు వేదిక, డంపింగ్ యార్డు, ఐకేపీ కొనుగోలు కేంద్రం, క్రీడా ప్రాంగణంతో పాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని తెలిపారు. మైనింగ్ అనుమతి ఉన్న తర్వాత ప్రభుత్వం వీటన్నింటికీ అనుమతి ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. మైనింగ్ నడిపితే పాఠశాల నిర్వహించడం కష్టమవుతుందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతాయన్నారు. ఎమ్మెల్యే విద్యా పరంగా ఆలోచించి మైనింగ్‌ను రద్దు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమనారాయణ, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య, సైదులు, బీజేపీ నాయకులు బంగారి, హరీష్, వెంకటయ్య, అభ్యుదయ కమిటీ సభ్యులు, రవి, గ్రామస్థులు చాంద్‌పాషా, రాంకుమార్, రైతులు సోమన్న తదితరులు పాల్గొన్నారు.



తొండ గ్రామంలో మైనింగ్ పనులు అడ్డుకుంటున్న గ్రామ అఖిలపక్ష నాయకులు

తుది దశకు ప్రణయ్ హత్య కేసు విచారణ

● 2019లో చార్జిషీట్ దాఖలు చేసిన పోలీస్‌శాఖ ● ఐదేళ్లకుపైగా కొనసాగిన కేసు విచారణ ● ఈ నెల 10న తీర్పు ● రిజర్వు చేసిన రెండో అదనపు సెషన్స్ ఎస్సీ, ఎస్టీకోర్టు

మిర్యాలగూడ అర్బన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసు విచారణ తుది దశకు చేరుకుంది. తన కుమార్తె కులాంతర వివాహం చేసుసుకుందన్న నెపంతో తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్‌తో 2018 సెప్టెంబరు 14వ తేదీన ప్రణయ్‌ను హత్యచేయించాడు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12న చార్జిషీట్ దాఖలు చేయగా ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతోపాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈ నెల 10వ తేదీకి రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో నిందితులుగా పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించే తుదితీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నారు.



ప్రణయ్ (ఫైల్)

ల్యాండ్ పూలింగ్‌పై హెచ్‌ఎండీఏ కసరత్తు

● హైదరాబాద్ శివారు ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించిన యంత్రాంగం ● భూ యజమానులతో సంప్రదింపులు

చౌటుప్పల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ శివారు ప్రాంతాలపై హెచ్‌ఎండీఏ దృష్టి సారించింది. శివారు ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్‌పై కసరత్తు చేస్తుంది. ఇప్పటికే ల్యాండ్ పూలింగ్‌కు అనువైన ప్రాంతాలను ఎంపిక చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. రానున్న రెండు నెలల్లో భూసేకరణను పూర్తిచేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తమకు అనుకూలమైన ప్రాంతాలలో ఎన్నిఎకరాలు భూ సేక రణ చేయవచ్చు ఎంతమంది రైతులు ముందుకు వస్తారనే దానిపై కసరత్తు జరుగుతోంది.

శివారు ప్రాంతాల్లో భూసేకరణ

రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు అత్యంత సమీపంలో ఉన్న శివారు ప్రాంతాలపై అధికారులు దృష్టి కేంద్రీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని దండు మల్కాపురం, భూదాన్ పోచంపల్లి, రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొర్రెముల, ప్రతాప్ సింగారం, బోగారం లాంటి ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న ప్రాంతాలను ఇందుకోసం ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతాల్లో ఎన్ని ఎకరాల భూములు వెంచర్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. రైతుల నుంచి ఎన్ని ఎకరాలు సేకరించవచ్చు అనే దానిపై సమాలోచనలు జరుగుతున్నాయి. రెండు నెలల వ్యవధిలో సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో రైతుల నుంచి భూములను సేకరించినందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చే రైతులకు 60శాతం మేర అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇచ్చేందుకు హెచ్‌ఎండీఏ నిశ్చయించుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరిపి భూములు ఇవ్వడం వల్ల వారికి కలిగే ఉపయోగాలను రైతులకు వివరించాలని అధికారులు భావిస్తున్నారు.

భూముల సేకరణ కోసం రైతులతో సంప్రదింపులు

హెచ్‌ఎండీఏ ఎంపిక చేసిన శివారు ప్రాంతాల్లో భూసేకరణ కోసం ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయి. తమకు అవసరమైన ప్రాంతాలలో భూములు కలిగి ఉన్న రైతులతో హెచ్‌ఎండీఏ అధికారులు సంప్రదింపులు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. తమ భూములను ల్యాండ్ పూలింగ్ ఇస్తే 60 నుంచి 40శాతం పద్ధతిలో భూమిని అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు రైతులకు వివరిస్తున్నారు. రైతుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని తెలుస్తోంది. అధికారులు ఎంపిక చేసిన ప్రాంతాలలో భూముల ధరలు అధిక ఉన్నాయని, హెచ్‌ఎండిఏ అధికారులు ఇచ్చే వాటా తమకు గిట్టుబాటు కాదని కొంతమంది రైతులు అధికారులకు తేల్చి చెప్పినట్లు సమాచారం. అంతేకాకుండా అభివృద్ధి పేరిట జాప్యం జరిగిన, పూర్తిస్థాయిలో భూసేకరణ జరగకపోయినా తాము అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు తమ అభిప్రాయాలు చెప్పినట్లు సమాచారం. ఒకవేళ భూములు ఇవ్వడానికి ముందుకొస్తున్న రైతులు సైతం నిర్ణీత గడువు లోపల ప్రాజెక్టు పూర్తి చేస్తేనే భూములు ఇవ్వడానికి ముందుకు వస్తామని మరి కొంతమంది రైతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము నిర్దేశించుకున్న ప్రాంతాల్లో 1000 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్ ద్వారా వెంచర్లను డెవలప్ చేయాలని భావిస్తున్న హెచ్‌ఎండీఏ ప్రయత్నం ఎంతవరకు ఫలిస్తుందో వేచి చూడాల్సిందే.



హెచ్ఎండీఏ వెంచర్ (ఫైల్)

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వేములపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తెలి పిన వివరాల ప్రకారం... మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన ఏర్పుల నరేష్, ఈదరి ఉపేందర్ తమ ట్రాక్టర్ల ద్వారా అనుమతులు లేకుండా ఉమ్మడి మండలంలోని బొమ్మకల్ పాలేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి నరేష్, ఉపేందర్‌లతోపాటు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సూర్యాపేట జిల్లాలో ఇద్దరు ఆర్ఐల సస్పెన్షన్

మోతె, మార్చి5(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా మోతె రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ భూ రికార్డుల్లో ట్యాంపరింగ్‌కు పాల్పడిన ఇద్దరు ఆర్ఐలు సస్పెండ్‌కు గురయ్యారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ మంగళవారం రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించగా అందులో రికార్డుల్లో మార్పులు జరగడంతో ట్యాంపరింగ్‌కు పాల్పడ్డట్లు తేలడంతో ఆర్ఐలు మన్సూర్ అలీ, నిర్మలదేవిని సస్పెండ్ చేసినట్లు బుధవారం ప్రకటనలో తెలిపారు.

లారీ బోల్తా.. త్రుటిలో తప్పిన ప్రమాదం

చింతపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని పోలేపల్లిరాంనగర్ సమీపంలో బుధవారం అదుపు తప్పి లారీ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కొండమల్లేపల్లి నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న లారీ డ్రైవర్ పోలేపల్లిరాంనగర్ మూల మలుపు వద్ద నిలిపారు. ఈ క్రమంలో పక్కనే శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి ఏర్పాటు చేశారు. లారీ నిలపడంతో అదుపు తప్పి లారీ బోల్తా పడింది. ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.

కండక్టర్ నిజాయితీ.. పర్సు అప్పగింత

దేవరకొండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నుంచి దేవరకొండకు వస్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడి పర్సును మరిచి కొండమల్లేపల్లిలో దిగాడు. బస్సు దేవరకొండకు చేరుకోగానే కండక్టర్ బుచ్చిరెడ్డి, డ్రైవర్ బోజ్యానాయక్ పర్సును గమనించి బస్సులో దొరికిన పర్సును దేవరకొండ ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. ప్రయాణికుడు పోగొట్టుకున్న పర్సులో రూ.14500 నగదు, ఆధార్, బ్యాంక్, ఏటీఎం, విలువైన కార్డులు ఉన్నాయి. కాగా పర్సును బస్సులో పోగొట్టుకున్నానని ప్రయాణికుడు వెంకటయ్య బుధవారం దేవరకొండ ఆర్టీసీ అధికారులను సంప్రదించగా విచారణ చేసి ప్రయాణికుడికి పర్సును అందజేసినట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సైదులు తెలిపారు. ప్రయాణికుడు మర్చిపోయిన పర్సును నిజాయితీగా అప్పగించినందుకు కండక్టర్ బుచ్చిరెడ్డి, డ్రైవర్ బోజ్యానాయక్‌లను సిబ్బంది అభినందించారు.

మానసికస్థితి సరిగాలేక వ్యక్తి ఆత్మహత్య

మోత్కూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మానసికస్థితి సరిగాలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగింది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన బీసు లింగస్వామి(55) మూడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్సపొందినప్పటికీ అతని మానసిక స్థితి సరిగా లేదు. రోజూ ఇంటి నుంచి బయటకు వెళ్లి కొంతసేపు తిరిగి మళ్లీ వచ్చేవాడు. బుధవారం కూడా ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. మధ్యాహ్నం సుందరయ్య కాలనీ వెనుక చెట్టుకు ఉరి వేసుకుని ఉన్నాడని ఓ వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో కుటుంబసభ్యులు వెళ్లి చూసేసరికి మోదుగు చెట్టుకు వైర్‌తో ఉరి వేసుకుని విగత జీవిగా వేలాడుతున్నాడు. కుటుంబసభ్యుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పంచనామా నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్న పేట ఆస్పత్రికి తరలించారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి. నాగరాజు తెలిపారు. లింగస్వామికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.



లింగస్వామి(ఫైల్)

లారీ ఢీకొని యువకుడు మృతి

మఠంపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన నందిగామ నరేందర్(20) మంగళవారం పనినిమిత్తం బైక్‌పై మఠంపల్లికి వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా బక్కమంతుల గూడెం గ్రామ సమీపంలో అతివేగంగా లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. నరేందర్ అన్న గోపి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



నరేందర్ (ఫైల్)

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

భువనగిరి రూరల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి శివారులోని పగిడిపల్లి పాత కలెక్టరేట్ భవన సమీపంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మృ తుడు సుమారు 40నుంచి 45 సంవత్సరాల వయసు కలిగి ఉన్నాడు. వారం రోజులుగా పగిడిపల్లి పరిసరాల్లో భిక్షాటన చేస్తూ తిరు గుతున్నట్లు గ్రామస్థులు తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు. మృత దేహంపై ఎలాంటి గాయాలు లేవన్నారు. మృతదేహం కనిపించడంతో స్థానికులు 100కు ద్వారా సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లాకేంద్ర ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తెలిస్తే సెల్: 8712662472, 8712662733 నెంబర్లను వివరాలు తెలిపాలని సూచించారు.



నల్లనయ్యగా నారసింహుడు

● రాత్రి వేళ వాహన సేవల్లో చిన్ని కృష్ణుడిగా...

యాదగిరిగుట్ట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : సృష్టిలోని సకల ప్రాణులపై తన దయా గుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకున్నాడు. దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృధుమ ధుర గానంతో సమ్మోహన పరుస్తూ ఏకశి ఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజను లకు దర్శనమిచ్చారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన బుధవారం స్వామి వారు శ్రీకృష్ణ అలంకరణలో ప్రత్యేక సేవలు అందుకున్నారు. జగత్తులో మంచిని రక్షించి.. చెడును చెండాడి, చేసేది ఎవరైనా, చేయించేది నేనే అంటూ లోక జనులంద రికీ జ్ఞానసంపదలు ప్రసాదించిన శ్రీ కృష్ణుడి అలంకరణలో నారసింహుడిని భక్తులు దర్శించి తరించారు. పల్లకిలో మంగళవాయిద్యాల నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. ఉత్సవాలు ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచా ర్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మ కర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈ వోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమేష్‌బాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేష్‌గౌడ్, ధీరావత్ రామరావునా



పొన్నవాహన సేవలో స్వామి వారు

యక్, రాజన్‌బాబు, వాసం వెంకటేశ్వర్లు, దాసోజు నరేష్, రాకేష్‌రెడ్డి, ముద్ద సాని నరేష్, వేముల వెంక టేశ్, ఉద్యోగ పాల్గొన్నారు.

పొన్న వాహనంపై చిలిపికృష్ణుడి చిద్విలాసం

భక్తపారాయణుడు జగద్రక్షకుడు శ్రీ మహావిష్ణువు లోకక ల్యాణం కోసం అవ తరించిన అవతార రూపాల్లో లక్ష్మీనర సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో దివ్య వాహన సేవలు అందుకుంటున్నారు. బుధ వారం రాత్రి స్వామి వారు పొన్నవాహన సేవపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్త జనులకు దర్శన మిచ్చారు. పొన్న చెట్టు నీడలో చిలిపి కృష్ణుడు చేసిన రాసలీలా వైభవాలు భాగవతంలో పేర్కొన్న రీతిలో వాహన సేవ ఆహ్లాదకరంగా నిర్వహించారు. పొన్నవృక్షంపై వాసుదేవ స్వరూ పమని సకల భక్తులకు ఆశ్రయం కలిగించే వాహన సేవలో స్వామిని భక్తులు దర్శించుకు న్నారు.

భారీ ఈదురుగాలులు...

వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నప్పుడు ఉదయం భారీగా ఈదురుగాలులు వీచాయి. సంగీత కళాతోరణం ఎదురుగా భక్తుల కోసం తాత్కాలిక పందిరి ఊడిపోయింది. అదేవిధంగా తూర్పు రాజగోపురం ఎదురుగా ఎండలో కళాకా రులు మంగళవాయిద్యాలు వాయించారు. తిరిగి వాటిని పునరుద్ధరించారు. అదేవిధంగా భక్తు లకు అవకాశం ఇవ్వాల్సిందిపోయి స్వామివారి అలంకరణ సేవలో సంప్రదాయ దుస్తులు ధరించని పలువురు సేవను మోస్తూ ఫొటోలు దిగారు.



బ్రహ్మోత్సవాల్లో నేడు

లక్ష్మీనరసింహుడి వార్షిక తిరుక ల్యాణ బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన గురువారం ఉదయం వేదపారాయ ణాలు, గోవర్ధనగిరిధారి అలంకార సేవ నిర్వహించనున్నారు. రాత్రి పొన్నవాహన సేవ నిర్వహి స్తారు.



స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకువస్తున్న స్వర్ణగిరి ఆలయ బాధ్యులు మానేపల్లి రామారావు, గోపీకృష్ణ, మురళీకృష్ణ, కుటుంబ సభ్యులు



ఆకట్టుకున్న భక్తి గేయాలు

స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధార్మిక, సాహిత్య, సంగీత సభల్లో బుధవారం పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. పంచనారసింహుడు కొలువుదీ రిన క్షేత్రమందు నిత్యం భక్తి గీతాలు, నృత్యాలు, భజనలు, వైదిక ప్రార్థనలతో ఆద్యంతం భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ప్రముఖ జానపద గాయ కురాలు తేలు విజయ భక్తిగీ తాలు ఆలపిం చగా భక్తులు ఆనందడోలికల్లో మునిగిపోయారు. ఉదయం 6 నుంచి 6.40 గంటల వరకు శ్రీ విశ్వాంజనే య(కార్వాన్) భక్తసమాజం, 6.40 నుంచి 7.20గంటల వరకు శ్రీ యాదాద్రి లక్ష్మీనరసిం హస్వామి(యాదగిరిగుట్ట) మహిళ భజన మండలి, 7.20 నుంచి 8 గంటల వరకు శివరామక్రిష్ణ(వేల్పుపల్లి) భజన మండలి భజనలు, 8 నుంచి 8.20 గంటల వరకు ఆస్థాన విద్వాంసుల మంగళ వాయిద్యం, 8.20 నుంచి 8.45 గంటల వరకు ఆస్థాన అర్చక బృందం వైదిక ప్రార్థన, 9 నుంచి 10 గంటల వరకు మసన చెన్నప్ప(హైదరాబాద్) ఉపనిషత్ వైభవంపై ఉప న్యాసం, 10 నుంచి 11.30 గంటల వరకు చేబ్రోలు నారాయణదాసు, హలియా సుభద్రా పరిణయం హరికథ, 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు సర్వరాగ ఆర్ట్స్ అకాడమి భక్తి సంగీతం, 12.15 నుంచి ఒంటి గంట వరకు మెరుగు రాఘ వేంద్ర తబలవాద్యంతో భక్తులను ఆకట్టుకున్నారు.



భక్తి గీతాలు ఆలపిస్తున్న తేలు విజయ బృందం

నిజాం పాలనలోనే ధర్మకర్తల మండలి


నిజాం పాలకుల హయాం నుంచే యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంపై ప్రభుత్వ పర్యవేక్షణ కొనసాగుతోంది. ఈ ఆలయానికి తొలి ధర్మకర్తల మండలిని నిజాం నవాబు ఆధ్వ ర్యంలో నియమించారు. సర్ సాలార్‌జంగ్ హయాంలో ఈ ప్రాంత తహసీల్దార్ రజాబ్ అలీ ఈ ఆలయానికి మొదటి ధర్మకర్త, పాలక మండలి చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన హయాంలోనే 1940లో కొండపైకి ఘాట్‌రోడ్డు నిర్మించారు. ఆ తర్వాత భువనగిరికి చెందిన రాందయాల్, రాయగిరికి చెందిన బీరకాయల రామారావు, బీరకాయల హనుమంతరావు, మందమాల నర్సింహారావు, పన్నాలాల్ పీటీ ఆలయ పాలకమండలి చైర్మన్లుగా కొనసాగారు. 1966లో రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ చట్టం రూపొందించడంతో ఆలయ అర్చక కుటుంబా నికి చెందిన రాధాబాయమ్మ వంశపారంపర్య ధర్మకర్తగా, చైర్మన్‌గా కొనసాగారు. ఆ తర్వాత ఆమె వారసులు కమలాబాయమ్మ చైర్మన్ కొన సాగారు. 15 ఏళ్ల ఆలయానికి పూర్తిస్థాయిలో ధర్మకర్తల మండలిని నియమించలేదు. ఆ తర్వాత కమలాబాయమ్మ కుటుంబ వారసులు భాస్కరాయణీ నరింహమూర్తి అనువంశిక ధర్మ కర్తగా కొనసాగుతున్నారు. కాగా, ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించగా యాద గిరిగుట్ట ఆలయాన్ని దేశంలోనే అద్భుత ఆల యంగా అభివృద్ధి చేయడానికి 2016లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన యాదగిరిగుట్ట ఆలయ అభి వృద్ధి ప్రాధికారక సంస్థ(టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ) (వైటీడీఏ) పేరుతో జిల్లా ప్రజాప్రతిని ధులు, అధికారులతో కలిసి ఏర్పాటు చేశారు. గత 15ఏళ్లుగా (2009 నుంచి) పాలకమండలి లేకుండానే అనువంశిక, ధర్మకర్తతోనే ఆలయ ఆలనా, పాలనా పనులు చక్కబెడుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-యాదగిరిగుట్ట)

లక్ష్మీనృసింహుడి అభిషేక వైభవం



లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆలయంలో వైభవోపే తంగా నిత్యం వేకువజామునే స్వయంభువులకు అభిషేకం నిర్వహిస్తారు. ప్రతీ నిత్యం వేకువజామునే స్వామిని అర్చ కబృందం పంచసూక్తాలు, దశ శాంతులు, సున్నాల పన్నం, చతుర్వేద, దివ్య ప్రబంధ పఠ నాలతో అభిషేకపూజలు చేపట్టడం ఆలయ సాంప్రదా యంగా వస్తోంది. పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో జరిగే వేడుకల్లో స్వామికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, సప్తనదీ జలాలతో అభిషేకం జరుగుతోంది. పంచామృ తాలతో లక్ష్మీనృసింహుడికి మహావైభవంగా నిజాభిషేకం నిర్వహించడం క్షేత్ర ప్రత్యేకత. నిజాభిషేక సమయంలో స్వామివారి వక్షస్థలంలో మంజలి(పసుపు) ముద్దతో తులసీమాల ధరించి సర్వకాల సర్వావస్థల్లో భక్తులను రక్షిస్తానని ప్రమాణ పూర్వకంగా ప్రార్థిస్తారు. అభిషేక సేవలో స్వామిని దర్శించు కున్న భక్తులకు తక్షణమే వరం అనుగ్రహిస్తాడని ఆర్యోక్తి. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం, బ్రహ్మోత్సవాల పరిస మాప్తి పర్వదినాల్లో అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించడం సంప్రదాయం. కాగా, ఆలయ పునర్నిర్మాణ సమయంలో బాలా లయంలో, ఆ తర్వాత ప్రధానాలయంలో కొలువైన స్వయంభువులను అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహిం చడం యథావిధిగా కొనసాగి స్తున్నారు. స్వామివారి జయం తోత్సవాల్లో మాత్రం సహస్ర కలశాభిషేకం వైభవంగా నిర్వ హిస్తారు.



కాండూరి వెంకటాచార్యులు, యాదాద్రి ఆలయ ప్రధానార్చకుడు

● రాత్రి వేళల్లోనే బ్రహ్మోత్సవ సేవోత్సవాలు



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి పూర్వం(తొలినాళ్లలో) శుద్ధ ఏకాదశి, ద్వాదశీ పర్వదినం రాత్రి వేళ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం అనంతరం స్వామివారి ఉత్సవ, విశేష సేవోత్సవాలు, బ్రహ్మోత్సవాలు నిర్వహ ణలో మార్పు చేసినప్పటి నుంచి ఉదయం వేళలో కూడా నిర్వహణ సాగుతోంది. మొదట్లో పౌర్ణమికి ముందు వార్షిక బ్రహ్మోత్సవాలు రావడంతో చంద్రుడి వెన్నలకాంతిలో లక్ష్మీనృసింహుడి దివ్య సేవలు వెన్నెల కాంతు లీనుతూ భక్తులకు దర్శనమిచ్చేవారు. ఈ వేడుకలను దర్శించుకునేందుకు చుట్టుప్ర క్కన గ్రామాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో మంగళవాయిద్యాలతో కొండపైకి చేరు కుని సేవోత్సవంలో స్వామిని దర్శించుకునేవారు. ప్రతీ ఏటా స్వామివారి బ్రహ్మోత్స వాలను మొదట్లో మూడు రోజులు, తర్వాత ఐదు రోజులు ఇప్పుడు నవాహ్నికంగా పదకొండు రోజులు జరుపుతున్నారు.

ఎండుతున్న పొలాలకు సాగు నీరు ఇవ్వాలి

● పురుగు మందు డబ్బాలతో రైతుల నిరసన
● ఎమ్మెల్యే సామేలు, సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలి
● బిక్కేరు పరిసర ప్రాంత రైతుల విజ్ఞప్తి

అడ్డగూడూరు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఎండుతున్న పొలాలకు సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం జాన కిపురం గ్రామంలో రైతులు పురుగుమందు డబ్బాలు పటుకుని నిర సన తెలిపారు. వారం నుంచి బిక్కేరులో నీరందక వరి పంట ఎండిపో తోందని, అధికారులకు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు తమ గోడును చెప్పినప్పటికీ వారు పట్టించుకోలేదని విమర్శిం చారు. బిక్కేరు వాగుకు వారం రోజులుగా అధికా రులు నీరు వదడంతో మోత్కూరు, సదర్‌షాపురం చెక్ డ్యాంల వరకే నీరు అందిందని, చిన్నపడి శాల, జానకీపురం, వస్తాకొండూరు, తాటిపాముల, చిర్రగూడూరు గ్రామాలకు సాగు నీరు అందకపోవ డంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. బిక్కేరు వాగును నమ్ముకొని వరి పంట సాగు చేస్తే నీరు లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు రైతు కుటుంబం నుంచి వచ్చాడని, రైతుల కష్టాలు కూడా ఎమ్మెల్యేకు తెలుసు అని అన్నారు. వెంటనే సాగు నీరును బిక్కేరు వాగులోకి రప్పించి ఈ ప్రాంతంలోని ఉండే పంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎండుతున్న పొలాల పరిస్థితిని వివరించాలని ఎమ్మెల్యే మందుల సామేలును రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు పచ్చి మట్ల వెంకటయ్య, పంజాల అంజయ్య, అంబటి సమ్మయ్య, చింత వెంక టయ్య, బోనాల అశోక్, బాబు, పంగిడయ్య, శ్రీకాంత్, నవీన్, వెంకన్న, వెంకటయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



జానకిపురంలో పురుగు మందుల డబ్బాలతో నిరసన తెలుపున్న రైతులు

ఎండిన వరికి పరిహారం ఇవ్వాలి

భువనగిరి రూరల్ : భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు రూ.25వేల పరిహారం అందించి, కొండపోచమ్మ ద్వారా చెరువులను నింపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధ వారం భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో ఎండిన వరి పైర్లను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. కాళేశ్వరం జలాలతో చెరువులను నింపి, రైతులకు సాగు నీరు అందజేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ సాగు నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్య దర్శి పల్లెర్ల అంజయ్య, మోటె ఎల్లయ్య, రైతులు ఎర్రబోయిన రమేశ్, నారాయణ, నర్సింహ, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



హన్మాపురం గ్రామంలో ఎండిన పంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

రైతులకు పరిచయం కానున్న

ఫూల్ మఖానా

(5వ పేజీ తరువాయి)

తినడం వల్ల పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రక్తంలో షుగర్ తగ్గడంతో పాటు రక్తహీనత లేకుండా చేస్తుంది. అధిక బరువును తగ్గించడంతోపాటు ఎము కలు, కండరాలు బలపడేందుకు ఉపయోగపడుతుంది. తామర పూలలాగ ఉండే మొక్కల నుంచి వంకాయ రంగులో ఉండే గింజలు ఉత్పత్తి అవుతాయి. పూర్తిస్థా యిలో నీటి అడుగున ఈ గింజల ఉత్పత్తి జరుగుతుంది. ఒక కాయ నుంచి 12 గింజల వరకు వస్తాయి. గింజలను ప్రాసెసింగ్ చేసిన అనంతరం పాప్‌కార్న్ మాదిరిగా కనిపిస్తాయి. మఖానా బ్రెడ్, పలు స్వీట్లను కూడా తయారుచేయవచ్చు. మఖానా బలవర్ధకమైన ఆహారం. అంతర్గత పంటలా 10 నుంచి 18 ఎకరాల వరకు మఖానాను జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సాగు చేసేలా అధికారులు ప్రణా ళికలను రూపొందించనున్నారు.

నల్లగొండ జిల్లాలో పలు ప్రాంతాల గుర్తింపు

సాధారణంగా మఖానా జల పంట. భూమిపై కూడా మఖానాను సాగు చేసేం దుకు జిల్లాలో పలు ప్రాంతాలను వ్యవసాయ అధికారులు గుర్తించారు. కేవీకే, ఏఆ ర్ఎస్, కొండమల్లేపల్లిలోని హెచ్‌ఆర్ఎస్‌లో, కట్టంగూరు మండలంలోని పలు గ్రామాలల్లో ఈ పంటను సాగు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఈ ప్రాంతాల్లో జూన్ మాసంలో పంట సాగును ప్రారంభించాలని వ్యవసాయ అధికారులు నిర్ణయించారు. ఆ తరువాత ఉత్పత్తులను బట్టి చెరు వులు, కుంటలు, నీటి వనరులు ఉన్న ప్రాంతాలల్లో సాగు చేయాలని నిర్ణయిం చారు. జపాన్, కొరియా, రష్యా, ఉత్తర అమెరికా, నేపాల్, బంగ్లాదేశ్‌లో కూడా మఖానా పెద్ద మొత్తంలో సాగవుతోంది. మఖానా పంట ఉత్పత్తితో పాటు ప్రాసె సింగ్‌లో బీహార్ రాష్ట్రం అగ్రగామిగా ఉంది. ఉత్పత్తిలో 80శాతంపైగా బీహార్‌లో సాగైందే. ఆ రాష్ట్రం రైతులు రూ.250కోట్ల మేర ఉత్పత్తులు సాధిస్తుండగా, అది మార్కెట్‌లో రూ.550కోట్ల వరకు ఆదాయం సమకూరుస్తోంది.

మఖానాతో రైతులకు ప్రయోజనం

రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆలోచన మేరకు మఖానా పంట సాగుపై బీహార్ రాష్ట్రంలో రెండు రోజులుగా అధికారులు, శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తున్నారు. మఖానా సాగు జిల్లాలో మొదలైతే రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది. జూన్ మాసంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో సాగును ప్రారంభిస్తాం. ఈ పంట సాగుపై రైతులకు త్వరలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తాం. ఈ నెల 6వ తేదీ వరకు బీహార్‌లో అధికా రులు, శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనంపై కలెక్టర్‌కు నివేదిక అందజేస్తాం. ఆ తరు వాత పంట సాగు ప్రారంభమవుతుంది.

● పి. శ్రవణ్‌కుమార్, జేడీఏ నల్లగొండ.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	526.50
టీఎంసీలు	161.3960
ఎడమకాల్వకు నీటి విడుదల	8718
కుడికాల్వకు	8023
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1800 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	280 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	నిల్ క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	18821 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	34.50 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	నిల్
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	633.17 అడుగులు
టీఎంసీలు	1.87
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	2.43 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	649.66 క్యూసెక్కులు

జీవితంలో ఒక్కసారైనా బుద్ధవనాన్ని సందర్శించాలి

నాగార్జునసాగర్, మార్చి5(ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తి జీవితంలో ఒక్కసారైనా నాగార్జునసాగర్‌లో ఉన్న బుద్ధవనాన్ని సందర్శించాలని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కార్యదర్శి ఆర్కే మిశ్రా అన్నారు. అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రమైన నల్లగొండ జిల్లా నాగార్జునసా గర్ హిల్‌కాలనీలో 274 ఎకరాల్లో నిర్మించిన బుద్ధవనాన్ని బుధవారం సందర్శించారు. కొన్ని రోజులుగా నల్లగొండ జిల్లాలో డీఆర్‌డీఏ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఆపదమిత్ర శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించ డానికి వచ్చిన ఆయన బుద్ధవనాన్ని సందర్శించారు. మొదటగా బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. బుద్ధవనంలోని చరిత వనం, ధ్యాన వనం, జాతక వనం, స్థూప వనం, మహాస్థూపాన్ని తిలకించారు. అనంతరం సాగర్ ప్రధాన డ్యాంను సందర్శించారు. బుద్ధవనం, సాగర్ డ్యాం విశేషాలను పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ ఆయనకు వివ రించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, ప్రోటోకాల్ ఆర్‌ఐ దండా శ్రీనివాస్‌రెడ్డి, ఆపదమిత్ర ప్రోగ్రాం శిక్షకులు ఉన్నారు.



బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ఆర్కే మిశ్రా, తదితరులు

నిడమనూరు కోర్టుకు హాజరైన సీపీఎం నేతలు

నిడమనూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఓ కేసు విచారణ వాయిదా నిమిత్తం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీర భద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వ రరావు, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి సహా పలు వురు పార్టీ రాష్ట్ర నాయకులు బుధవారం నిడమనూరు మున్సిఫ్ కోర్టుకు హాజరయ్యారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి సాగు, తాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 2017లో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడంతో అప్పటి ప్రభుత్వం అనేక మంది సీపీఎం నాయకులపై కేసు నమోదు చేసింది. దీంతో అప్పటి నుంచి 20 మంది సీపీఎం నాయకులు కోర్టు వాయిదాకు హాజరవుతున్నారు. కేసు విచారించిన న్యాయమూర్తి వచ్చే నెల 17కు వాయిదా వేశారు.



కోర్టు వద్ద సీపీఎం నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి

జాతీయ సదస్సుకు ఎంపిక

దేవరకొండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): భా రత సంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13, 14వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుప్పం ద్రావిడియన్ విశ్వ విద్యాల యంలో నిర్వహించే దక్షిణ భారతదేశం లోని 'జానపద గిరిజన సంఘాల సాంప్ర దాయ వ్రాతప్రతులు' అనే అంశంపై జాతీయ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు హైదరాబాద్ విశ్వ విద్యాలయం నుంచి నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పంబాల పర్వతా లుకు 'గిరిజన తాళ్లపత్ర గ్రంథాయాలను సంరక్షించడం, సంస్కృతిక చారిత్రక మనుగడ, అవశ్యకత' అనే అంశంపై ప్రసంగించనున్నారు. ఎర్వతాలును హైదరాబాద్ విశ్వ విద్యా లయం వైస్ చాన్సిలర్ ఆచార్య బీజేరావు, తెలుగుశాఖ అధ్య క్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అభినందించారు.



సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

● *సైబర్ క్రైం డీఎస్పీ లక్ష్మీనారాయణ*

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. మెడికల్ కళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు పలు రకాలుగా ఉంటాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రం హోమ్ పేరుతో ఆకర్షితులను చేస్తూ కొన్నిసార్లు భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులను కాజేస్తారని తెలిపారు. డబ్బులు నష్టపోతే వెంటనే క్రైం హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధికారులతో పాటు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సైదులు, సైబర్ క్రైం సిబ్బంది రియాజ్, మోక్షిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ అభివృద్ధికి నిరంతర కృషి

● *ఎమ్మెల్యే వేముల వీరేశం*


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ మునిసిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మునిసిపాలిటీ పరిధిలోని 5, 8, 9 వార్డుల్లో రూ.60లక్షల వ్యయంతో బుధవారం నూతనంగా నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నకిరేకల్‌ను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నుంచి అధిక నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, కమిషనర్ బాలయ్య, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మున్నయ్య

మర్రిగూడ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా తగు చర్య లు తీసుకోవాలని ఎంపీడీవో మున్నయ్య అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, మిషన్‌భగీరథ గ్రిడ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నీటి ఎద్దడిపై ఏమైనా సమస్యలు తన దృష్టికి తీసుకవస్తే అధికారుల సమన్వయంతో సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు నీటిఎద్దడిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి ప్రారంభమవుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ బక్క శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

● *మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి, నోముల*


కేతేపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు లింగయ్య, భగత్

కేతేపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత యాసంగి సీజన్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సాగునీరు, విద్యుత్ సక్రమంగా అందక పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నకిరేకల్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, నోముల భగత్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కళ్ల ముందే పంటలు ఎండుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం రైతుల పట్ల బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. వారి వెంట పార్టీ నాయకులు కె.ప్రదీప్‌రెడ్డి, బంటు మహేందర్, ఎం.వెంకట్‌రెడ్డి, బి.శ్రీనివాసయాదవ్, కొండ వెంకన్న, వెంకన్నయాదవ్, సత్యనారాయణ, అంజయ్య, డి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళను కాపాడిన పోలీసులు

● *భర్తతో గొడవ పడి పిల్లలను తీసుకుని వెళ్లిన భార్య*

● *హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తింపు*

కనగల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) భర్తతో గొడవపడి ఇద్దరు పిల్లలను తీసుకుని భార్య అదృశ్యమైంది. కొన్ని గంటల తర్వాత ఆత్మహత్య చేసుకుంటున్నానని బంధువులకు ఫోన్ చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫిర్యాదు అందిన గంట వ్యవధిలోనే ఆమె ఆచూకీ గుర్తించారు. సురక్షితంగా ఇంటికి తీసుకురావడానికి చర్యలు తీసుకున్నారు. ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జీచెన్నారం గ్రామానికి చెందిన కాలం నాగరాజు, నాగజ్యోతి దంపతులకు ఓ పాప, బాబు ఉన్నారు. మంగళవారం ఉదయం భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. అనంతరం పని నిమిత్తం భర్త ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి వచ్చే సరికి భార్యా పిల్లలు కనిపించలేదు. వారి కోసం బంధువులు, స్నేహితులను వాకబు చేసినా సమాచారం తెలియలేదు. దీంతో నాగరాజు కనగల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు. నాగజ్యోతి తన బంధువుకు ఫోన్‌చేసి తనకు బతకాలని లేదని, ఆత్మహత్య చేసుకుంటున్నాని చెప్పి ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసింది. ఆ కాల్ ఆధారంగా ఫిర్యాదు వచ్చిన గంట వ్యవధిలోనే పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఆమె హైదరాబాద్‌లోని హయత్‌నగర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడి పోలీసుల సహకారంతో నాగజ్యోతి, ఇద్దరు పిల్లలను హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ నుంచి ఆమెను ఇంటికి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి నాగజ్యోతి, ఇద్దరు పిల్లల జాడ కనుగొని, వారి ప్రాణాలను కాపాడిన ఎస్ఐకి నాగజ్యోతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కుంటను చెత్తతో నింపుతున్నారు

● *డంపింగ్‌యార్డుగా మారిన వైనం*

● *ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు*


పోతురాజు కుంటలో చెత్తపోసి తగులబెడుతున్న మునిసిపల్ సిబ్బంది

చిట్యాల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఎక్కడైనా చెరువులను, కుంటలను నీటితో నింపి రైతులకు సాగునీరు అందిస్తారు. కానీ చిట్యాల మునిసిపల్ కేంద్రంలో కుంటను డంపింగ్ యార్డుగా చేసి చెత్తతో నింపుతున్నారు. అంతేకాక చెత్తను తగలబెడుతుండటంతో జాతీయ రహదారి వెంట వెళ్లే వాహనదారుల కళ్లల్లో పొగ నింపుతున్నారు. చిట్యాలలో జాతీయ రహదారిని ఆనుకుని పాల కేంద్రం ఎదురుగా పోతురాజు కుంట ఉంది. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణం గల కుంట గతంలో వర్షాకాలంలో వరద నీటితో కళకళలాడేది. కొంత కబ్జాకు గురికాగా ఉన్న దానిలో నీరు లేకపోవడంతో మునిసిపాలిటీ వారు వారు డంపింగ్‌యార్డుగా మార్చి చెత్తను పోసి తగులబెడుతున్నారు. చెత్తను తగులబెట్టడం ద్వారా వచ్చే పొగతో జాతీయ రహదారి వెంట పోయేవారు, సమీప కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కబ్జాకు గురైన కుంట స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానిక రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేయగా వారు సర్వేకు ఆదేశించారు. కుంటను పునరుద్ధరించి నీటితో నింపాలని, డంపింగ్ యార్డును తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

డంపింగ్‌యార్డు తరలించాలి



డంపింగ్ యార్డు మునిసిపాలిటీకి దూరంగా తరలించాలని, కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకుని కుంటను పునరుద్ధరించాలి.

● రావుల చినవెంకన్న, చిట్యాల

స్థల సేకరణ చేస్తున్నాం



చెత్త డంపింగ్ సమస్యగా మారింది. స్థలం దొరకడం లేదు. అందుకే చిట్యాలకు సమీపంలో రెండు చోట్ల డంపింగ్ చేస్తున్నాం. డంపింగ్ యార్డు దూరంగా తరలించడానికి స్థలాన్ని పరిశీలిస్తున్నాం. స్థల సేకరణ చేశాక డంపింగ్ యార్డులను తరలిస్తాం.

● వీరేందర్, మునిసిపల్ కమిషనర్

ఆపదమిత్ర వలంటీర్ల శిక్షణ కార్యక్రమం పరిశీలన

నల్లగొండ, మార్చి 4(ఆంధ్రజ్యోతి): జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరుగుతున్న ఆపదమిత్ర వలంటీర్ల శిక్షణ కార్యక్రమం ఎన్‌డీఎంఏ అధికారులు బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్‌డీఎంఏ సెక్రటరీ ఆర్‌కె.మిత్రా, ప్రాజెక్టు స్పెషలిస్టు లికున్‌పాత్ర, ఆపదమిత్ర రాష్ట్ర నోడల్ అధికారి గౌతమికృష్ణ తేజ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు ఇసుక దళారుల బైండోవర్

కనగల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు ఇసుక దళారులను పోలీసులు తహసీల్దార్ పద్మ ఎదుట బుధవారం బైండోవర్ చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ విష్ణుమూర్తి మాట్లాడుతూ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాదారులను బైండోవర్ చేశామన్నారు. బైండోవర్ అయిన వారు ఇసుక అక్రమ రవాణా చేస్తూ మరోసారి పట్టుబడితే రూ.2లక్షల వరకు జరిమానా విధిస్తామన్నారు. అదేవిధంగా దొంగతనాలకు, నేరాలకు పాల్పడిన మరో ముగ్గురిని పోలీస్ స్టేషన్‌ను ఎస్ఐ పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చిట్యాలరూరల్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరడ, ఆరెగూడెం, వెలిమినేడుతో పాటు పలు పాఠశాలల్లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయుల పాత్రలను పోషించి ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్రలను పోషించారు. ఉపాధ్యాయులు పాత్రలను పోషించారు. నిత్యం తోటి విద్యార్థులతో కలిసి పాఠాలను వినే విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయుల పాత్రలో తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. వారు చేసే బోధనలను ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సంలో చేసిన పాత్రలను విద్యార్థులు భవిష్యత్తులో నిజం చేసుకుని సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను అప్పగించాలి


శివనేనిగూడెంలో ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నాంపల్లి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను అప్పగించాలని సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. బుధవారం లబ్ధిదారులకు అందజేసిన భూమిని పరిశీలించి లబ్ధిదారులతో సమావేశమయ్యారు. మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామంలో సర్వేనెంబర్6,7లో అప్పటి ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి 82మందికి పట్టాలను ఇచ్చి పంపిణీ చేసింది. అక్కడ మౌలిక వసతులు కల్పించలేక పోవడంతో లబ్ధిదారులు నివాసాలు ఏర్పాటు చేసుకోలేదు. దీంతో గ్రామంలోని కొంతమంది ఆ భూమిని కబ్జా చేశారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సీపీఎం పార్టీ పోరాటాలు చేస్తున్న అధికారులు స్పందించడం లేదన్నారు. పేదల పక్షాన రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము లక్ష్మయ్య, గడ్డం గురుమూర్తి, జడ వెంకటయ్య, ఇరిగి శ్రీను, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

కేతేపల్లి: అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపీఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య విమర్శించారు. ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా కేతేపల్లి మండల కేంద్రంలో బుధవారం సీపీఎం నాయకులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి లూర్దుమారయ్య మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజల ఆశలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తూ వస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజల నుంచి సేకరించిన సమస్యల పరిష్కారానికి సీపీఎం దశల వారీగా ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చౌగోని నాగయ్య, వంగూరి వెంకన్న, వీరబోయిన సౌడయ్య, జటంగి భిక్షం, సాయమ్మ, లింగమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చిట్యాల : భూగర్భజలాలు అడుగంటడంతో సాగునీరు అందక పంట ఎండిపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమీటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాల, శివనేనిగూడెంలలో ఎండిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు లేక ఎండిపోయిన వరిపంటకు ఎకరానికి 25వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టంపై సర్వే చేయాలనీ కోరారు. రైతు భరోసా పథకం సంపూర్ణంగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట సరోజ, బొబ్బల సుధాకర్‌రెడ్డి, లడే రాములు, ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి


దివ్యాంగురాలైన కుమార్తెను ఎత్తుకొని పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చిన తండ్రి

మర్రిగూడ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షలు అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ బక్క శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలోని ఆదర్శ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను ఆయన తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణపై సీఎస్‌లను అడిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో మున్నయ్య, సీఎస్‌లు సంతోష్‌కుమార్, శివ స్వరూపరాణి, డీవో శిరీష, జ్యోతి ఉన్నారు.

పరీక్షలకు 26 మంది గైర్హాజర్

బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షకు 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో కలిపి మొత్తం 348 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా రెండు పరీక్ష కేంద్రాల్లో కలిపి 26 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు సీఎస్‌లు సంతోష్, శివస్వరూపరాణి తెలిపారు.


కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి కళాశాలలో ఇంటర్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

21 మంది విద్యార్థులు

నార్కట్‌పల్లి: ఇంటర్ ప్రథమ సంవత్సరం మొదటి రోజు పరీక్షల్లో నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రెండు కేంద్రాలకు సంబంధించి 21 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొత్తం 240 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 234 మం ది చిన్న నారాయణపురంలోని గురుకుల కళాశాలలో మొత్తం 232 మంది విద్యార్థులకు గాను 217 మంది విద్యార్థులే హాజరయ్యారు.

భక్తి భావంతోనే మంచి చెడుల పరిజ్ఞానం

● *ఎమ్మెల్యే మందుల సామేలు*

శాలిగౌరారం, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవరుచుకున్నప్పుడే మంచి చెడుల పరిజ్ఞానం అవగతమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని పార్వతీ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎడ్ల బండ్ల ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ వల్లాల ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. ఆలయ ధర్మకర్తలు వావిలాల వేణునాథశర్మ, వావిలాల వేణునాథశర్మ, వావిలాల రామలింగయ్యశర్మలు ఎమ్మెల్యే సామేలు శాలువా కప్పి సన్మానించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అన్నెబోయిన సుధాకర్, పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, నాయకులు షేక్ ఇంతియాజ్ అహ్మద్, భూపతి వెంకన్న, పెరుమాండ్ల నరేష్, మాదగోని రామలింగయ్య, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, నాగరాజు, సైదులు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా లక్ష్మీనర్సయ్య

నకిరేకల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా నల్లగొండ జౌళిశాఖ ప్రొసిడింగ్ ప్రకారం మాజీ అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీనర్సయ్య బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జౌళి శాఖ ఏడీవో బి. గోపాల్, నకిరేకల్ మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ముడుదుడ్ల కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షుడు గుర్రం అంతయ్య, దుస్స సత్యనారాయణ, యల్లయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

నార్కట్‌పల్లి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈనెల 17న నిర్వహించే పద్మశాలి సంఘం 17వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సంఘం మండల నాయకుడు పోచంపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మహాసభకు సంబంధించిన కరపత్రాలను, ఆహ్వాన పత్రికలను బుధవారం నార్కట్‌పల్లిలో ఆవిష్కరించారు. మహాసభకు పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గర్దాసు వెంకటేశ్వర్లు, వెంకట్‌నారాయణ, రాములు, యాదగిరి, పిరికిపళ్ల స్వామి, చిట్యాల శ్రీను, కోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అదే దందా.. పంథా..

(5వ పేజీ తరువాయి)

ఆరోపణలున్నాయి. అన్నిస్థాయిల్లో సహకారం అందడం వల్లే ఈ దందాని మూడుపువ్వులు ఆరుకాయలుగా నిర్వహించారని చెబుతున్నారు. రేషన్ దుకాణాల్లో ఈపోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్‌సేల్) ద్వారా లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకుంటున్నా అన్నింటినీ సమన్వయం చేస్తూ తమ దందాని కొనసాగిస్తుండడం అధికారుల, ఉద్యోగుల సహకారంతోనేనని స్పష్టమవుతోంది. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బీన్నైస్ మిల్లులను తమ ఆధీనంలో ఉంచుకుంటున్న ఈ అక్రమవ్యాపారులు ఆ మిల్లుల అడ్డాగా ఈ బియ్యాన్ని నిల్వచేస్తూ దందా సాగిస్తున్నారు. పట్టుబడిన సమయంలో హడావిడి, కేసుల నమోదు తప్ప, ఈ దందాని పూర్తిగా నియంత్రించేందుకు అధికారయంత్రాంగం ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు బలంగానే ఉన్నాయి.

సరిహద్దు దాటుతున్న బియ్యం

రేషన్‌బియ్యం అక్రమదందా జిల్లాలో అన్ని ప్రాంతాల్లో యథేచ్ఛగా సాగుతోంది. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, చండూరు, చిట్యాల, నాగార్జునసాగర్ పట్టణాల కేంద్రంగా ఈ దందా విస్తరించింది. రేషన్‌డీలర్లు లబ్ధిదారుల నుంచి ఈ బియ్యాన్ని కొంతమేర తిరిగి మిల్లులకు విక్రయిస్తుంటే, మరికొంత లారీల ద్వారా సరిహద్దులు దాటిస్తున్నారు. మద్యం కంపెనీలకు ఈ బియ్యం సరఫరా చేస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. రెవెన్యూఅధికారులు, పోలీసులు, సివిల్‌సప్లయి అధికారుల కనుసన్నల్లో దందా సాగుతుండడంతో చెక్‌పోస్టుల వద్ద కూడా ఆపే నాథుడే కరువయ్యారని చెబుతున్నారు. నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, దేవరకొండ నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రాంతానికి, చిట్యాల, చండూరు, నల్లగొండ ప్రాంతాల నుంచి హైదరాబాద్ ప్రాంతానికి బియ్యం సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నారు. డీలర్లు, దళారీలు సేకరించే రేషన్ బియ్యం ప్రాథమికంగా డీసీఎం వ్యాన్, టాటా ఏసీల ద్వారా వారు ఏర్పాటుచేసుకున్న గోదాంలకు తరలిస్తారు. అక్కడి నుంచి రాత్రివేళలో లారీల్లో, వ్యానుల్లో లోడ్ చేసి ఏపీకి, ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. ఏపీకి చెందిన కొందరు వ్యాపారులు ఇక్కడి దళారీలు, డీలర్లతో నేరుగా సంబంధాలు పెట్టుకొని ఈ దందా సాగిస్తున్న విషయం ఇటీవల నాగార్జునసాగర్, మిర్యాలగూడలలో నమోదయిన కేసుల ద్వారా స్పష్టమవుతోంది. అదేవిధంగా కొంతమంది రైస్‌మిల్లు యజమానులు కూడా రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి, వాటిని రీసైక్లింగ్ చేసి తిరిగి గోదాంలకు మరలా సరఫరా చేస్తున్నారు. తాజాగా చిట్యాల వద్ద మిల్లులలో పట్టుబడిన బియ్యం ఈవిషయాన్నే ధ్రువపరుస్తోంది.

రెండు నెలల్లో నమోదైన కొన్ని కేసులు..

ఈ నెల 4వ తేదీన చిట్యాల మండలంలో రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగపు అధికారులు విశ్వసనీయసమాచారంతో రెండు రైస్‌మిల్లులపై దాడులు జరిపి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వనిపాకల గ్రామంలోని ఓ మిల్లులో 16 క్వింటాళ్ల, వట్టిమర్తిలోని మరో మిల్లులో 460 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేశారు. ఈ రెండు మిల్లులపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

● ఈ నెల 3వ తేదీన చింతపల్లి మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేయడంతో పాటు అక్రమ రవాణాదారులపై కేసు నమోదు చేశారు.

● ఈ నెల 1న చండూరు మండలం కొండాపురంలో వాంకుడోతు శ్రీధర్ నుంచి అయిదు క్వింటాళ్ల అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.

● ఫిబ్రవరి 25న నాగార్జునసాగర్ విజయపురి వద్ద అక్రమంగా ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తోన్న 40 క్వింటాళ్ల బియ్యాన్ని, వాహనాన్ని పట్టుకొని సీజ్ చేశారు. ఈ దందాకు సంబంధించి రేషన్‌డీలర్లు నరసింహ, విజయ్, నాగరాజుతో పాటు ఏపీలోని దుర్గికి చెందిన వెంకటేశ్వర్లు, మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

● ఫిబ్రవరి 13న నల్లగొండలోని పానగల్ ప్రాంతంలో రేషన్‌బియ్యం అక్రమంగా విక్రయించే రమేష్ ఇంట్లో దాడులు చేసి 11 క్వింటాళ్ల బియ్యం పట్టుకోగా, ఆయన బియ్యం నిల్వ చేసే రైస్‌మిల్లు వద్ద 117 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని సీజ్ చేశారు.

● ఫిబ్రవరి 1న మిర్యాలగూడ రూరల్ మండలానికి చెందిన నరేందర్, సురేష్‌ని పట్టుకుని వారి నుంచి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వీరిలో నరేందర్ 2019 నుంచి ఇదే దందా నిర్వహిస్తుండగా, అతడిపై 10 కేసులు నమోదైనట్లు డీఎస్పీ వెల్లడించారు. మిర్యాలగూడ డివిజన్‌లో ఇప్పటివరకు 98 కేసులు నమోదైనా పరిస్థితి మారకపోవడం ఇక్కడ వేళ్లానుకున్న రేషన్ మాఫియా తీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు.

● జనవరి 20వ తేదీన జిల్లాలోని పడమటిగూడెంలో కిరాణ వ్యాపారి వెంకటేశ్వర్లు వద్ద 100 క్వింటాళ్ల బియ్యం పట్టుబడగా, కేసు నమోదు చేశారు.

● జనవరి 12న నల్లగొండలోని వన్‌టౌన్ పరిధిలో 50 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. అదేరోజు దేవరకొండలో ఒక రేషన్ డీలర్ వద్ద 30 క్వింటాళ్ల బియ్యం పట్టుబడింది.

● జనవరి 8వ తేదీన తిరుమలగిరి మండలం నిమానాయక్‌తండాకు చెందిన డీలర్ దేశ్యాపై 6-ఏ కేసు నమోదు చేశారు.

● జనవరి 4న కొండమల్లేపల్లి మండలం చెన్నంపల్లి గేటు వద్ద 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేశారు.

ఇలా జిల్లాలో ఈ మండలం ఆ మండలం అనే తేడాలేకుండా, డీలర్లు, మిల్లర్లు కూడా పెద్దఎత్తున రేషన్‌దందాలో భాగస్వాములు కావడంతో నియంత్రణ కష్టమవుతున్న పరిస్థితి నెలకొంది.



అదే దందా పంథా

- అధికారులు, పొలిటీషియన్ల అండతో రెచ్చిపోతున్న మాఫియా
- డీలర్ల నుంచే మొదలవుతున్న బియ్యం సేకరణ
- ఏపీకీ తరలుతున్న వైనం

జిల్లాలో రేషన్ బియ్యం మాఫియా దందా కొనసాగుతూనే ఉంది. అధికారుల సహకారం, రాజకీయనేతల అండదండలతో దందా సాగిస్తోన్న వ్యాపారులు పేదలకందాల్సిన రేషన్‌బియ్యాన్ని దొడ్డిదారిన కొల్లగొడుతున్నారు. రేషన్ డీలర్లు, అక్రమవ్యాపారులు, కొందరు రైస్‌మిల్లర్లు కలిసికట్టుగా చేస్తున్న ఈ దందా వర్ధిల్లుతోంది. తాజాగా మంగళవారం రాష్ట్ర విజిలెన్స్ బృందం చిట్యాల మండలంలోని రెండు రైస్‌మిల్లులలో 476 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేయడంతో ఈ దందా మరోసారి వెలుగులోకి వచ్చింది. మూలాలను పెకిలించకుండా నామమాత్రపు కేసులతో సరిపెడుతుండడంతోనే దందా యథేచ్ఛగా కొనసాగుతుందనే విమర్శలొస్తున్నాయి.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి- నల్లగొండ)

జిల్లాలో రేషన్ బియ్యాన్ని అక్రమమార్గంలో సేకరించి అవే బియ్యాన్ని లారీల్లో పొరుగురాష్ట్రాల్లోని పోర్టులకు, మద్యం కంపెనీలకు విక్రయించే మాఫియా జిల్లాలో వేళ్లూనుకుపోయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రేషన్‌డీలర్లు, అక్రమవ్యాపారులు, కొందరు రైస్‌మిల్లర్లు ఈ మాఫియాతో చేతులు కలిపి ప్రతినెలా పెద్దసంఖ్యలో రేషన్ బియ్యాన్ని దొడ్డిదారిలో విక్రయిస్తున్నారు. సివిల్‌సప్లయిశాఖ అధికారులకు ఈ దందాపై అవగాహన ఉన్నప్పటికీ నామమాత్రపు తనిఖీలు, కేసులతో సరిపుచ్చుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో నియంత్రించలేని దుస్థితి కొనసాగుతోంది. ఈ వ్యవహారంలో రేషన్ దుకాణాల డీలర్లే కీలకంగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం తీసుకోవడానికి ఇష్టపడని వారికి డబ్బులు లేదంటే ఇతర వస్తువులను ఇచ్చి ఆ బియ్యాన్ని డీలర్లే మిగిలించుకుంటున్నారు. రేషన్ కోటా వచ్చిన వెంటనే వినియోగదారులు రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి వేలిముద్రలు వేసిన అనంతరం కిలోకి రూ.8చొప్పున లబ్ధిదారులకు డీలర్లు చెల్లిస్తున్నారు. ఇలా వినియోగదారుల నుంచి మిగిలించుకున్న బియ్యాన్ని మొత్తం రూ.20 నుంచి రూ.22 వరకు డీలర్లు విక్రయించుకుంటున్నట్లు సమాచారం. రేషన్ డీలర్లు, సివిల్‌సప్లయిస్ శాఖలో ఉండే ఉద్యోగులు, అధికారులతో కలిసి భారీగా బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు.



చిట్యాల మండలం వెలిమినేడులో పట్టుబడ్డ 16 క్వింటాళ్ల బియ్యం

తమతో కుమ్మక్కయిన డీలర్లకు సంబంధించి వారి కోటాలో కనీసం 30 నుంచి 40శాతం బియ్యం రేషన్‌దుకాణాలకు వెళ్లకుండా వీరు తమ మిల్లువద్దకు తరలించి, అక్కడ బస్తాలు మార్చుకొని మళ్లీ సీఎంఆర్ కోటా కింద (అదే మిల్లుకి కేటాయించిన కోటాతో పాటు, ఇతర మిల్లుల కోటాలోనూ ఈ బియ్యాన్నే అందించడం ద్వారా) ఈ బియ్యాన్ని ప్రభుత్వానికే అంటగడుతున్నారు. ఈ తతంగంలో రేషన్‌డీలర్లకు క్వింటాకు రూ.800లేక రూ.900 చొప్పున ఉద్యోగులు, అధికారులకు వారి వాటాలు ముట్టజెప్పడంతో పాటు పోలీసులకు కూడా మామూళ్లు అందిస్తున్నారనే

మిగతా 8వ పేజీలో

అక్రమార్కుల్లో రాని మార్పు

జిల్లాలో రేషన్ బియ్యం అక్రమరవాణాని నియంత్రించాలనే ఉన్నతస్థాయి ఆదేశాలతో పోలీసులు ఫిబ్రవరిలో సీరియస్‌గా యాక్షన్‌ప్లాన్ అమలుచేశారు. అక్రమబియ్యం వ్యాపారం చేసేవారిలో అయిదుకేసులు దాటి ఉన్న దాదాపు 15 మందిని ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్వోటీ పోలీసులు స్పెషల్ కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిసింది. అయినప్పటికీ సదరు వ్యాపారులు మాత్రం తమ దందా మార్చుకోకుండా ఎప్పట్లానే నెలలో డీలర్లకు రేషన్‌బియ్యం వచ్చిన వెంటనే గ్రామాల మీదబడి రేషన్‌బియ్యం సేకరించే కార్యక్రమం మొదలుపెట్టారు. రాష్ట్ర విజిలెన్స్ బృందమే నేరుగా అక్రమనిల్వలున్న మిల్లుల వద్దకు చేరుకొని సీజ్ చేయడం జిల్లాలో కొనసాగుతున్న రేషన్ అక్రమదందా వైఖరిని తెలియజేస్తోంది.

రైతులకు పరిచయం కానున్న

ఫూల్ మఖానా



- బీహార్ రాష్ట్రంలో విస్తృతంగా సాగవుతున్న పంట
- కలెక్టర్ ఇలాత్రిపాఠి మదిలో మెదిలిన ఆలోచన
- ఉమ్మడి జిల్లాకు, ఆపై రాష్ట్రంలో విస్తరించేలా ప్రణాళిక
- అధ్యయనం కోసం దర్భాంగకు వెళ్లిన అధికారులు, శాస్త్రవేత్తలు
- మఖానా సాగుతో రైతులకు ఆర్థిక ప్రయోజనం
- చెరువులు, కుంటలు, నీటి నిల్వల ప్రాంతాల్లో సాగుకు అనుకూలం

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా, ఆపై రాష్ట్రంలోని రైతులకు ఫూల్ మఖానా (తామర గింజలు) అనే నూతన పంటను పరిచయం చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. బీహార్ రాష్ట్రంలోని మిథిలాంచల్‌తో పాటు పలు జిల్లాల్లో మఖానా పంట సాగుతో హబ్‌గా అభివృద్ధి చెందింది. మఖానా సాగుతో ఆ రాష్ట్రంలో రైతులు మంచి ఆదాయాన్ని గడిస్తున్నారు. దీంతో ఆ ప్రాంత రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయి. మఖానా ఉత్పత్తిలో బీహార్ రాష్ట్రంలోని మిథిలాంచల్ ప్రసిద్ధి చెందింది. ఇక్కడి మఖానాకు జీఐ ట్యాగ్ కూడా లభించింది. అదేవిధంగా రాష్ట్రంలోని దర్భాంగ, మదుబని, బెట్టియా, లవుర్యా జిల్లాల్లో కూడా ఈ పంట అధికంగా సాగవుతోంది. ప్రధానంగా చెరువులు, కుంటల్లో, నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఇది సాగవుతుంది. అయితే నల్లగొండ జిల్లాలోని శాస్త్రవేత్తలు వ్యవసాయాధికారులు కొద్దిపాటి నీటి వనరులతో ఈ పంటను సాగు చేసే యోచనలో ఉన్నారు. ఈ పంట చేతికి వచ్చేందుకు సుమారు 8 నెలల సమయం పడుతుంది. ఐదు కిలోల విత్తనాలతో సాగు చేస్తే 600 కిలోల వరకు మఖానా ఉత్పత్తి వస్తుంది.

100 గ్రాముల మఖానాకు రూ.300లు

మఖానా ఉత్పత్తులు ప్రస్తుతం మాల్స్‌లో పెద్ద దుకాణాల్లో విక్రయిస్తున్నారు. 100 గ్రాముల మఖానా ధర రూ.300 వరకు ఉంది. ఇవి పాప్‌కార్న్ లాగా ఉంటాయి. మఖానాతో పలు వంటకాలు కూడా చేయవచ్చు. మఖానా

మిగతా 7వ పేజీలో...



బీహార్ రాష్ట్రంలో ఫూల్ మఖానా సాగును పరిశీలిస్తున్న నల్లగొండ జిల్లా అధికారులు, శాస్త్రవేత్తలు, పంటను చూపుతున్న బీహార్ రైతు

కలెక్టర్ ఆలోచనతో..



బీహార్ రాష్ట్రంలో మఖానా సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించడం కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఎంతగానో ఆకర్షించింది. గత నెలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు పసుపుబోర్డు ఇచ్చిన మాదిరిగానే బీహార్ రాష్ట్రానికి మఖానా పంటల బోర్డు ఇవ్వడంతో ఆ పంట సాగు విధివిధానాలపై అధ్యయనం చేయాలని ఆమె తలపెట్టారు. ఈ ఆలోచన వచ్చిన వెంటనే నల్లగొండ జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్‌తో పాటు శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మఖానా పంటపై సమీక్ష నిర్వహించారు. తాను గమనించిన విషయాలను అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పడంతో పాటు మఖానా సాగును నల్లగొండ జిల్లా రైతులకు పరిచయం చేయాలని, ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేలా ప్రణాళికలు రూపొందించాలని, ఆ ప్రణాళికను ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రంలోని దర్భాంగకు నల్లగొండ జిల్లా నుంచి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు గత రెండు రోజులుగా దర్భాంగలోని జాతీయ మఖానా పరిశోధన కేంద్రంలో అధ్యయనం కోసం పర్యటిస్తున్నారు. అదేవిధంగా మిథిలాంచల్‌తో పాటు దర్భాంగలోని పలు గ్రామాలల్లో మఖానా పంట సాగు తీరు తెన్నులను రైతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఈనెల 6వ తేదీ వరకు ఈ బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి తిరిగి వచ్చిన తరువాత వారు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి నివేదికను అందజేస్తారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 619మంది విద్యార్థులు గైర్హాజరు



నల్లగొండలోని ఓ కేంద్రంలో విద్యార్థులను తనిఖీచేస్తున్న సిబ్బంది

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు జిల్లాలోని 52 పరీక్ష కేంద్రాల్లో 14,685మంది విద్యార్థులకు 14,066మంది హాజరు కాగా, 619మంది గైర్హాజరయ్యారు. ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 12,675మంది విద్యార్థులకు 12,272మంది పరీక్ష రాయగా, 403మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2,010 మంది విద్యార్థులకు 1,794మంది పరీక్ష రాయగా, 216మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. ఉదయం 9 మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. నిమిషం నిబంధన తొలగించడంతో ఆలస్యంగా వచ్చినా అనుమతి ఇచ్చారు. వేసవి కావడంతో కొన్ని పరీక్షా కేంద్రాల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు సమాచారం.

విద్యార్థుల నమోదు పెంచాలి : డీఈవో

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో డీఎస్సీ-2024 ద్వారా నియామకమైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలల్లోని విద్యార్థులందరూ సబ్జెక్టుల వారీగా ఆశించిన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొనాలని, విద్యాబోధన ఆంగ్లమాధ్యమంలో సమర్థంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆర్.రామచంద్రయ్య, శిక్షణ కేంద్ర ఇన్‌చార్జీలు చందునాయక్, యూసుపుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పొన్నవాహనంపై లక్ష్మీనృసింహుడు



- బ్రహ్మోత్సవాల్లో చిన్నికృష్ణుడి అలంకార సేవలో స్వామివారు
- అలరించిన తేలు విజయ గానలహరి

విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- కనగల్ పీహెచ్‌సీలో గ్లకోమా సెంటర్ ప్రారంభం

కనగల్, మార్చి 5:(ఆంధ్రజ్యోతి) విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం కనగల్ పీహెచ్‌సీ నూతన భవనంతో పాటు గ్లకోమా సెంటర్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా గ్లకోమా సెంటర్‌ను కనగల్ పీహెచ్‌సీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించామన్నారు. అతిత్వరలోనే దేవరకొండ నియోజకవర్గంలో మరో గ్లకోమా కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. గడిచిన 15 నెలల్లో పేదల వైద్యానికి ఎల్‌వోసీల కింద రూ.16వందల కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇక నుంచి పేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీలను 24 గంటల్లోగా అందజేస్తామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు బదులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎల్‌వోసీ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కొత్త బిల్డింగ్ సముదాయాన్ని గోషామహాల్ స్టేడియంలో రూ.26వందల కోట్లతో నిర్మిస్తున్నట్టు వివరించారు. పాత ఉస్మానియా ఆసుపత్రిని అక్కడే కొనసాగిస్తామన్నారు. అన్నిరకాల వైద్య సౌకర్యాలను ఒకే చోట లభించేలా హైదరాబాద్‌లో నాలుగు టిమ్స్ ఆసుపత్రులను ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో నిర్మిస్తామన్నారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని సూపర్‌స్పెషాలిటీగా మారుస్తామన్నారు. అనంతరం కనగల్ హైస్కూల్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. కనగల్ కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు గ్లకోమా కేంద్రంలో కంటి పరీక్షలు చేయించుకుని, కంటి చూపును కాపాడుకోవాలన్నారు. ఇదిలావుంటే సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఆశావర్కర్లు మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రాలు అందజేసారు. కనగల్‌లో కమ్యూనిటీహాల్‌ను నిర్మించాలని గ్రామ అంబేడ్కర్ యువజన సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఎంహెచ్‌వో శ్రీనివాస్, డీఈవో భిక్షపతి, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో జయరాం, ఎంఈవో పద్మ, ఎంపీవో సుమలత, పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ నల్లగొండ ఏఎంసీ చైర్మన్ రమేష్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివా‌స్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మందడి రాంచంద్రారెడ్డి, గడ్డం అనూప్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య, మురళిగౌడ్, భారతి వెంకన్న, భిక్షం యాదవ్, రాజారెడ్డి, హఫీజుద్దీన్ కరీంముల్లా, జియావుద్దీన్, గోలి జగాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గ్లకోమా కేంద్రంలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

'నీట్'కు కేంద్రాలను గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, పాల్గొన్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మే 4న నిర్వహించనున్న నీట్‌కు ప్రభుత్వ సంస్థలోనే పరీక్షా కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి ఆమె తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది ప్రభుత్వ సంస్థల్లోనే నీట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నుంచి సుమారు 2,800 నీట్ రాసే అవకాశం ఉందన్నారు. అందుకు అవసరమయ్యే పరీక్షా కేంద్రాలను గుర్తించి, అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, నీట్ ప్రవేశ పరీక్ష నోడల్ అధికారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్, డీఈవో భిక్షపతి, డీఎస్పీ రమేష్, పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

కొండమల్లేపల్లి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికా ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నీటి సరఫరా అంశంపై మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలన్నారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో బాలరాజురెడ్డి, ఏపీవో రామచంద్రునాయక్, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి

గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్

దేవరకొండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్ అన్నారు. బుధవారం దేవరకొండలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను నల్లగొండ రిజినల్ కోఆర్డినేటర్ బలరాంతో కలిసి ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థినుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో ముఖాముఖీ మాట్లాడారు. ప్రభుత్వం గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం సౌకర్యం కల్పిస్తోందన్నారు. కళాశాలలోని గ్రంథాలయం, ల్యాబ్, స్టోర్‌రూంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ ఆయన్ను కలిసి దేవరకొండ నియోజకవర్గానికి ఏకలవ్య మోడల్‌స్కూల్‌ను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట దేవరకొండ ఏఎస్పీ మౌనిక, కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, తదితరులు ఉన్నారు.



కళాశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న డాక్టర్ శరత్, ఏఎస్పీ మౌనిక

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

డీపీవో కొండా వెంకయ్య

నిడమనూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) కొండా వెంకయ్య హెచ్చరించారు. బుధవారం నిడమనూరు మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యదర్శి, సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పలువురు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మైసయ్య, ఉదయ్ అనే ఇద్దరు సిబ్బందిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అంతకుముందు ఇంటి పన్నుల వసూళ్లపై ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెలాఖరు వరకు నూరు శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీవో కేదార్‌నాథ్, కార్యదర్శులు మధుసూదన్, నర్సింహాచారి, సత్యనారాయణ, అశోక్, రామలింగయ్య, పావని, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరులో పంచాయతీ సిబ్బందితో మాట్లాడుతున్న డీపీవో వెంకయ్య

దళితులు సామాజిక, రాజకీయ సమానత్వం సాధించాలి

● దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకన్న



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వెంకన్న

మిర్యాలగూడ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): దళితులు సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలని దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న అన్నారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యాలయంలో దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దళితులపై కుల వివక్ష, అంటరానితనం, దాడులు, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు వెలుగుచూడటం సభ్యసమాజానికి సిగ్గుచేటని అన్నారు. సమానత్వ సాధనలో భాగంగా దళితులను సంఘటితం చేసేందుకు మార్చి 10, 11, 12 తేదీల్లో వేములవాడలోని మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్రస్థాయి సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఐకమత్యంగా ఉండి హక్కుల సాధనోద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అందుగుల సైదులు, కొండేటి విజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

దామరచర్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ప్రతిపక్షాలు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసే అసత్య ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ధనావత్ సిద్ధునాయక్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో నాగునాయక్, బంటు కిరణ్, కందుల నర్సింహారెడ్డి, గాలం వెంకన్నయాదవ్, రవితేజనాయక్, గాలం వేణు, వంశీనాయక్, మోహన్‌నాయక్, బాలునాయక్, మోహన్‌రెడ్డి, శివనాయక్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజు

డిండి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని డిండి ఎస్ఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం సైబర్, క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాల నుంచి నగదు ఖాళీ చేయడం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, ఖాతా దుర్వినియోగం, న్యూడ్ కాల్స్‌పై అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ మోసానికి గురైతే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, శ్రీలత, బిక్షమయ్య, రమ, సుశీల, రామారావు, విజయ్, వెంకటేష్, చెన్నయ్య, సోమయ్య, రవి, కృష్ణ, జ్యోతి, సందీప్, పీసీలు వెంకటేష్, వీరస్వామి పాల్గొన్నారు.

పేర్ల బాలుకు డాక్టరేట్



బాలు

హాలియా, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో అనుముల మండలం కుపాస్‌పల్లి గ్రామానికి చెందిన పేర్ల బాలుకి పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రకటించినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ తెలిపారు. ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ, ఐసీఎస్ఎస్ఆర్, ఎస్ఆర్‌సీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ కె. అంజిరెడ్డి సూచనలతో 'ఫైనాన్స్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు ఆఫ్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్' అనే అంశంపై చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్నారు. కుపాస్‌పల్లి గ్రామం నుంచి డాక్టరేట్ పొందిన మొట్టమొదటి విద్యార్థి అయిన బాలును కుటుంబసభ్యులు, గ్రామస్థులు, సన్నిహితులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. బాలు పరిశోధనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాములునాయక్‌కు సముచిత స్థానం కల్పించాలి

నాగార్జునసాగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రాములునాయక్‌కు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని సాగర్ బంజారా నాయకులు కోరారు. సాగర్ హిల్‌కాలనీలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ఫ్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజనులను ఏకతాటిపైకి తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించిన రాములునాయక్‌కు ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలని కోరారు. మంత్రి వర్గంలో ఒక్క గిరిజన మంత్రి కూడా లేకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు చంద్రమౌళీ నాయక్, చందులాల్ నాయక్, బాలునాయక్, శివనాయక్, ఏడుకొండలు నాయక్, నాగు నాయక్, జమున, వరకుమారీ, రంగమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మాడ్గులపల్లి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మాడ్గులపల్లి మండలకేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన వేముల నరసింహ (36) మేస్త్రీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. పని నిమిత్తం చెరుపల్లి నుంచి మిర్యాలగూడకు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. అదే రూట్లో వెళ్తున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. నరసింహను మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు నరసింహకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ప్రమాద విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి(సాగర్), మార్చి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోయగూడెం గ్రామంలో ఈ నెల 7వ తేదీన మేము సైతం మీ కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండర్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో 7వ తేదీన హైదరాబాద్ మలక్‌పేట యశోద ఆసుపత్రి, లయన్స్ ఐ ఆసుపత్రి, శ్రీలక్ష్మీ నర్సింహ డెంటల్ ఆస్పత్రుల సహకారంతో వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెళ్లి కానుక అందజేత

వేములపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన బయ్యా సాదయ్య సైదమ్మ దంపతుల కుమార్తె మహేశ్వరి, పోలబోయిన ఏడుకొండలు నాగలక్ష్మి దంపతుల కుమార్తె త్రివేణి వివాహం నిశ్చయమైంది. వారికి బుధవారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి శ్రీరామన్న కల్యాణకానుకను అందజేశారు. ఆయా కుటుంబాలకు ఆయన పెళ్లి కుమార్తెలకు చీరెతో పాటు వంట సామగ్రిని అందజేశారు. పేద ఆడపిల్లలను ఆదుకునేందుకు రామన్న కల్యాణ కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చందనబోయిన చంద్రయ్య, తరి సైదులు, వెంకటేశ్వర్లు, భిక్షం, అశోక్, శ్రీను, వెంకన్న, సైదులు, శివారెడ్డి, చింటు పాల్గొన్నారు.

మోదీతోనే ప్రగతి సాధ్యం

చింతపల్లి, మార్చి5(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీతోనే దేశం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేతావత్ లాలునాయక్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్‌యాదవ్, కుక్కడపు రామకృష్ణ, కనిగిరి గోవర్ధన్, సందపట్ల రాజేష్‌సాగర్, గోవింద్, క్రాంతి, బాల్‌రాజ్, గొట్టె పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఎల్ఆర్ఎస్ ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ మహ్మద్‌యూసుఫ్ కోరారు. దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీలోగా ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకునే దరఖాస్తుదారులకు ప్రభుత్వం ఫీజులో 25 శాతం రాయితీ ఇస్తుందన్నారు. సందేహాల నివృత్తికి దరఖాస్తుదారులు మునిసిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఆయన వెంట పట్టణ ప్రణాళిక అధికారులు అంజయ్య, జ్ఞానేశ్వరి ఉన్నారు.

ఏటీఎంలు లేక ఇక్కట్లు

● నగదు విత్‌డ్రాకు ఇబ్బందులు

● ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి నష్టపోతున్న ఖాతాదారులు



అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల్లో భాగంగా లబ్ధిదారులకు నేరుగా నగదు అందించకుండా పారదర్శకత కోసం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. తాజాగా రైతు భరోసా, రైతు రుణమాఫీ, పింఛన్ డబ్బులు, ఉపాధి హామీ పథకాల డబ్బును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాయి. కానీ నగదు విత్‌డ్రా చేసేందుకు రెండు మండలాల్లో ఒక్క ఏటీఎం సెంటర్ లేదు. గుడిపల్లి మండలకేంద్రంలో ఉన్న అది ఎప్పుడు పని చేస్తుందో ఎవరికీ తెలియదు. అది ఉన్న దూరభారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉమ్మడి మండలంలో మూడు బ్యాంకులు ఉన్నా బ్యాంకుల ఎదుట రోజంతా నిరీక్షిస్తున్నామని ఖాతాదారులు వాపోతున్నారు. పీఏపల్లి మండలంలో 25 గ్రామ పంచాయతీలు, గుడిపల్లి మండలంలో 12 పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 20 వేలకు పైగా ఖాతాదారులు ఉన్నారు. ఈ రెండు మండలాల్లో రెండు తెలంగాణ గ్రామీణ బ్యాంకులు, స్టేట్ బ్యాంకు ఉన్నాయి. అయితే పీఏపల్లి మండలంలో రెండు బ్యాంకులు ఉన్న ఏటీఎం లేకపోవడంతో పక్క మండలం కొండమల్లేపల్లికి వెళ్తున్నారు.

ఆధార్ కార్డుతోనే విత్‌డ్రా..

రెండు మండలాల్లో ఏటీఎం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఖాతాదారుల అవసరాన్ని ఆసరాగా తీసుకుంటున్న ప్రైవేటు వ్యక్తులు, ఆధార్ బయోమెట్రిక్, వేలిముద్ర ఆధారంగా నగదు విత్‌డ్రా చేస్తున్నారు. దీంతో ఖాతాదారుల నుంచి కమీషన్ తీసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ఖాతాదారులకు తెలియకుండా తమ ఖాతాల్లోకి నగదు బదిలీ చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు స్పందించి మండలకేంద్రం, అంగడిపేటసెంటర్‌లో ఏటీఎం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఏటీఎం ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద ఏటీఎం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. బ్యాంకు మూసి ఉన్న సమయంలో నగదు విత్‌డ్రా చేసేందుకు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తున్నాం. మండలంలో ఏటీఎం సెంటర్ ఏర్పాటు చేయాలి.

● పున్న విజేందర్, అంగడిపేట ఎక్స్‌రోడ్డు

ప్రయాణ ప్రాంగణానికి పేరు పెట్టరూ

చింతపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వేంకటేశ్వరనగర్ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణానికి పేరు పెట్టడానికి అధికారులు ముందుకు రావడం లేదు. గతంలో ఈ బస్టాండ్‌కు మాల్ బస్టాండ్‌గా నామకరణం చేసి పెయింటింగ్ వేయించారు. ఇటీవల బస్టాండ్‌లో సీసీ రహదారితో పాటు రంగులు వేశారు. ఆర్టీసీ అధికారులు నెలలు గడుస్తున్నా బస్టాండ్‌కి పేరు రాయించడం లేదు. గొడుకొండ్ల గ్రామస్థులు మాత్రం బస్టాండ్‌కు గొడుకొండ్ల రాయాలని డిమాండ్ చేస్తున్నారు.



పేరు లేకుండా కొనసాగుతున్న ప్రయాణ ప్రాంగణం ఇదే..

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



మిర్యాలగూడ: పరీక్ష కేంద్రాన్ని పరిశీలలిస్తున్న సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్

దేవరకొండ, మిర్యాలగూడ టౌన్, నాగార్జునసాగర్, కొండమల్లేపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షకు నాలుగు పరీక్ష కేంద్రాలలో 1220 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఇంటర్మీడియట్ అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసినట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు.

● మిర్యాలగూడ పట్టణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రథమ సంవత్సర విద్యార్థులకు బుధవారం తొలి పరీక్ష నిర్వహించగా విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకున్నారు. పట్టణంలోని ఏడు సెంటర్లలో నిర్వహిస్తున్న పరీక్షలను చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తున్నారు. పరీక్షా కేంద్రాలను సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, తహసీల్దార్ హరిబాబు, మునిసిపల్ కమిషనర్ యూసుఫ్ తదితరులు పరిశీలించారు. కాగా ఆయా సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంచడంతో పాటు పరీక్ష సమయంలో పట్టణంలోని జీరాక్స్ సెంటర్లను మూసిఉంచాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

● నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. సాగర్‌లో రెండు పరీక్ష కేంద్రాలు ఉండగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 173 మంది విద్యార్థులకు గానూ 168 మంది హాజరుకాగా 5 గురు గైర్హాజరైనట్లు, బీసీ గురుకుల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 183మందికి 167 మంది హాజరుకాగా 16 మంది గైర్హాజర్ అయినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు.

● కొండమల్లేపల్లిలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 328 మందికి గాను 294 మంది హాజరు కాగా 34మంది గైర్హాజరయ్యారు. వీరిలో 27 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉండటం గమనార్హం. క్రాంతి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షకేంద్రంలో 179మంది విద్యార్థులకు 178 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

ప్రజాసమస్యలపై అధ్యయనం-పోరాటం

● సీపీఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి



మిర్యాలగూడ: సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

మిర్యాలగూడ, నిడమనూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై మార్చి మాసంలో పోరుబాట చేపడుతున్నట్లు సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన నిర్వహించిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమైందని అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి వారికి అవసరమైన సంక్షేమ పథకాలు అందేవిధంగా సంతకాల సేకరణ చేపట్టాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్, మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, ఆయూబ్, అరుణ, మల్లయ్య, బిక్షం, కరీమున్నీసా బేగం, శ్రీను, రామారావు పాల్గొన్నారు.

● నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపోరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో 840 సర్వే నెంబరులో 37 మందికి 75 గజాల చొప్పున గతంలో లేఅవుట్ లేకుండా, హద్దులు లేకుండా పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొండేటి శ్రీను, కత్తి లింగారెడ్డి, కందుకూరి కోటేష్, కొమాండ్ల గుర్వయ్య, నల్లబోతు సోమయ్య, కుంచం శేఖర్, సుదర్శన్, చంద్రశేఖర్, రామరాజు, యశోద పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

● దేవరకొండ ఏఎస్పీ మౌనిక



గుర్రంపోడులో మోడల్ స్కూల్‌లో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ మౌనిక

గుర్రంపోడు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. మండలంకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం వాహన డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి కుటుంబాలకు దూరం కావద్దని, ప్రమాదాలు జరగకుండా పరిమిత వేగంతో ప్ర యాణించాలన్నారు. 18 ఏళ్లలోపు వారు వాహనాలు నడిపితే వా రి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరిం చారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. డివైడర్ల మలుపు వద్ద వాహన వేగాన్ని తగ్గించాలన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు గురికావద్దు

విద్యార్థులు విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఏఎస్పీ మౌనిక అన్నారు. డ్రగ్స్, గంజాయి వ్యసనాలకు గురికావద్దని అన్నారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఆకస్మికంగా గుండెపోటుకు గురైన వారికి సీపీఆర్ చేసి ఎలా ప్రాణాలు కాపాడవచ్చో డెమో ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెడ్ నర్స్ శారదకుమారి అవగాహన కల్పించారు. గుండెకు మెదడుకు మధ్య రక్తప్రసరణలో ఆటంకం ఏర్పడినప్పుడు అకస్మాత్తుగా మనిషి కుప్ప కూలిపోతాడని, ఆ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ఎవరైనా సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. సమావేశంలో సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ పసుపులేటి మధు, ప్రిన్సిపాల్ జి.రాగిణి, పీహెచ్ఎన్ శారదకుమారి, వాహన డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూమిలేని పేదలందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): జాబ్‌కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని ప్రతీ పేద కుటుంబానికి రూ.12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. పీఏపల్లిలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి 200 రోజులు పని కల్పించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రమాదబీమా కల్పించి, ఉచిత వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కావలి కృష్ణయ్య, సత్యనారాయణ, కూలీలు అవలీల, హమీనా, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలుచేయాలి

నాగార్జునసాగర్, మార్చి5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమ మహిళా నాయకురాలు జానకిరెడ్డి డిమాండ్ చేశారు. సాగర్‌లో బుధవారం ఉద్యమకారులు ప్రభుత్వానికి బుధవారం పోస్టుకార్డులను పంపించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలంతో పాటు రూ.25 వేల పింఛన్, హెల్త్‌కార్డులు, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నందికొండ మాజీ కౌన్సిలర్ రమేష్‌జీ, చంద్రమౌళీనాయక్, శేఖరాచారి, సత్యనారాయణ, లక్ష్మణ్‌నాయక్, గుజ్జల కొండలు పాల్గొన్నారు.

అదే దందా.. పంథా

(5వ పేజీ తరువాయి)

ఆరోపణలున్నాయి. అన్నిస్థాయిల్లో సహకారం అందడం వల్లే ఈ దందాని మూడుపువ్వులు ఆరుకాయలుగా నిర్వహించారని చెబుతున్నారు. రేషన్ దుకాణాల్లో ఈపోస్ (ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్‌సేల్) ద్వారా లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకుంటున్నా అన్నింటినీ సమన్వయం చేస్తూ తమ దందాని కొనసాగిస్తుండడం అధికారుల, ఉద్యోగుల సహకారంతోనేనని స్పష్టమవుతోంది. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బిన్నీరైస్ మిల్లులను తమ ఆధీనంలో ఉంచుకుంటున్న ఈ అక్రమవ్యాపారులు ఆ మిల్లుల అడ్డాగా ఈ బియ్యాన్ని నిల్వచేస్తూ దందా సాగిస్తున్నారు. పట్టుబడిన సమయంలో హడావిడి, కేసుల నమోదు తప్ప, ఈ దందాని పూర్తిగా నియంత్రించేందుకు అధికారయంత్రాంగం ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు బలంగానే ఉన్నాయి.

సరిహద్దు దాటుతున్న బియ్యం

రేషన్‌బియ్యం అక్రమదందా జిల్లాలో అన్ని ప్రాంతాల్లో యథేచ్ఛగా సాగుతోంది. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, చండూరు, చిట్యాల, నాగార్జునసాగర్ పట్టణాల కేంద్రంగా ఈ దందా విస్తరించింది. రేషన్‌డీలర్లు లబ్ధిదారుల నుంచి ఈ బియ్యాన్ని కొంతమేర తిరిగి మిల్లులకు విక్రయిస్తుంటే, మరికొంత లారీల ద్వారా సరిహద్దులు దాటిస్తున్నారు. మద్యం కంపెనీలకు ఈ బియ్యం సరఫరా చేస్తున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. రెవెన్యూఅధికారులు, పోలీసులు, సివిల్‌సప్లయి అధికారుల కనుసన్నల్లో దందా సాగుతుండడంతో చెక్‌పోస్టుల వద్ద కూడా ఆపే నాథుడే కరువయ్యారని చెబుతున్నారు. నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, దేవరకొండ నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రాంతానికి, చిట్యాల, చండూరు, నల్లగొండ ప్రాంతాల నుంచి హైదరాబాద్ ప్రాంతానికి బియ్యం సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నారు. డీలర్లు, దళారీలు సేకరించే రేషన్ బియ్యం ప్రాథమికంగా డీసీఎం వ్యాన్, టాటా ఏసీల ద్వారా వారు ఏర్పాటుచేసుకున్న గోదాంలకు తరలిస్తారు. అక్కడి నుంచి రాత్రివేళలో లారీల్లో, వ్యానుల్లో లోడ్ చేసి ఏపీకి, ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. ఏపీకి చెందిన కొందరు వ్యాపారులు ఇక్కడి దళారీలు, డీలర్లతో నేరుగా సంబంధాలు పెట్టుకొని ఈ దందా సాగిస్తున్న విషయం ఇటీవల నాగార్జునసాగర్, మిర్యాలగూడలలో నమోదయిన కేసుల ద్వారా స్పష్టమవుతోంది. అదేవిధంగా కొంతమంది రైస్‌మిల్లు యజమానులు కూడా రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి, వాటిని రీసైక్లింగ్ చేసి తిరిగి గోదాంలకు మరలా సరఫరా చేస్తున్నారు. తాజాగా చిట్యాల వద్ద మిల్లులలో పట్టుబడిన బియ్యం ఈవిషయాన్నే ధ్రువపరుస్తోంది.

రెండు నెలల్లో నమోదైన కొన్ని కేసులు..

ఈ నెల 4వ తేదీన చిట్యాల మండలంలో రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగపు అధికారులు విశ్వసనీయసమాచారంతో రెండు రైస్‌మిల్లులపై దాడులు జరిపి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వనిపాకల గ్రామంలోని ఓ మిల్లులో 16 క్వింటాళ్ళ, వట్టిమర్తిలోని మరో మిల్లులో 460 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేశారు. ఈ రెండు మిల్లులపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

● ఈ నెల 3వ తేదీన చింతపల్లి మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేయడంతో పాటు అక్రమ రవాణాదారులపై కేసు నమోదు చేశారు.

● ఈ నెల 1న చండూరు మండలం కొండాపురంలో వాంకుడోతు శ్రీధర్ నుంచి అయిదు క్వింటాళ్ల అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.

● ఫిబ్రవరి 25న నాగార్జునసాగర్ విజయపురి వద్ద అక్రమంగా ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తోన్న 40 క్వింటాళ్ల బియ్యాన్ని, వాహనాన్ని పట్టుకొని సీజ్ చేశారు. ఈ దందాకు సంబంధించి రేషన్‌డీలర్లు నరసింహ, విజయ్, నాగరాజుతో పాటు ఏపీలోని దుర్గికి చెందిన వెంకటేశ్వర్లు, మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

● ఫిబ్రవరి 13న నల్లగొండలోని పానగల్ ప్రాంతంలో రేషన్‌బియ్యం అక్రమంగా విక్రయించే రమేష్ ఇంట్లో దాడులు చేసి 11 క్వింటాళ్ల బియ్యం పట్టుకోగా, ఆయన బియ్యం నిల్వ చేసే రైస్‌మిల్లు వద్ద 117 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని సీజ్ చేశారు.

● ఫిబ్రవరి 1న మిర్యాలగూడ రూరల్ మండలానికి చెందిన నరేందర్, సురేష్‌ని పట్టుకుని వారి నుంచి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వీరిలో నరేందర్ 2019 నుంచి ఇదే దందా నిర్వహిస్తుండగా, అతడిపై 10 కేసులు నమోదైనట్లు డీఎస్పీ వెల్లడించారు. మిర్యాలగూడ డివిజన్‌లో ఇప్పటివరకు 98 కేసులు నమోదైనా పరిస్థితి మారకపోవడం ఇక్కడ వేళ్లూనుకున్న రేషన్ మాఫియా తీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు.

● జనవరి 20వ తేదీన జిల్లాలోని పడమటిగూడెంలో కిరాణ వ్యాపారి వెంకటేశ్వర్లు వద్ద 100 క్వింటాళ్ల బియ్యం పట్టుబడగా, కేసు నమోదు చేశారు.

● జనవరి 12న నల్లగొండలోని వన్‌టౌన్ పరిధిలో 50 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. అదేరోజు దేవరకొండలో ఒక రేషన్ డీలర్ వద్ద 30 క్వింటాళ్ల బియ్యం పట్టుబడింది.

● జనవరి 8వ తేదీన తిరుమలగిరి మండలం నిమానాయక్‌తండాకు చెందిన డీలర్ దేశ్యాపై 6-ఏ కేసు నమోదు చేశారు.

● జనవరి 4న కొండమల్లేపల్లి మండలం చెన్నంపల్లి గేటు వద్ద 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేశారు.

ఇలా జిల్లాలో ఈ మండలం ఆ మండలం అనే తేడాలేకుండా, డీలర్లు, మిల్లర్లు కూడా పెద్దఎత్తున రేషన్‌దందాలో భాగస్వాములు కావడంతో నియంత్రణ కష్టమవుతున్న పరిస్థితి నెలకొంది.